0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 243 విశాఖపట్నం, 12 జూలై 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

జైపూర్ రాజా విగ్రహాన్ని బీచ్‌రోడ్డులో ప్రతిష్టించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): విశాఖపట్నంలో ఆంధ్ర విశ్వ విద్యాలయానికి అత్యంత విలువైన భూమిని, కోట్లకొద్దీ డబ్బుని విరాళంగా ఇచ్చిన ఒడిషా జైపూర్ సంస్థానం మహారాజా రాజా విక్రమ్ దేవ్ వర్మ విగ్రహాన్ని అర్కే బీచ్ రోడ్డులో ప్రతిష్టించాలని బిజెపి ఎంపి జీవీఎల్ నరసింహా రావు డిమాండ్ చేశారు.

రాజా విక్రమ్ దేవ్ వర్మ బహుముఖ ప్రజ్ఞాశాలి, బహు భాషాకోవిదులు అనీ, ఆంధ్రా మరియు ఉత్కళవిశ్వ విద్యాలయాల స్థాపకులు అనీ జీవీఎల్ కొనియాడారు. విద్య మీద ఉన్న మక్కువతో మేరే ప్రాంతాలకు తరలి పోవలసిన ఆంధ్రా విశ్వ విద్యాలయానికి అవసరమైన కోట్లాది రూపాయల విలువైన భూమిని, ఆరోజుల్లోనే లక్షలాది రూపాయల ధానాన్ని చెల్లించారని, విశాఖకు మాత్రమే కాక ఉత్తరాంధ్ర అభివృద్ధికి విద్యను మాత్రమే సరైన మార్గంగా గుర్తించి విద్యాభివృద్ధికి అవిరళ కృషి చేసిన విద్యా ప్రదాత రాజా విక్రమ్ దేవ్ వర్మ అని జీవీఎల్ అన్నారు.

జీవీఎల్ ఈరోజు రాజావారి మనుమని భార్య ప్రస్తుత జైపూర్ సంస్థానం రాజమాత, మహారాణి మయంకా కుమారిదేవిని వారి హవా మహల్ నందు కలవడం జరిగింది. వారితో

(మిగతా 2లో)

ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న వ్యవసాయ, ఎస్సెళ్ళి బ్యాంక్ లింకేజ్, రాష్ట్ర ప్రభుత్వ స్కీములు అయినా నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు, ఏపీ టిడ్కో ఇండ్లు తదితర రంగాలకు లక్ష్యం మేరకు అందరు బ్యాంకర్లు రుణాలందించి జిల్లా ఆర్థిక ప్రగతిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున బ్యాంకర్లు, జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రుణ ప్రణాళిక వార్షిక త్రైమాసిక అమలు , సాధించిన ప్రగతిపై బ్యాంకర్లతో డి సి సి / డి ఎల్ సి ఆర్ సమావేశం జివిఎంసి కమిషనర్ సాయి కాంత్ వర్మ తో కలిసి జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా గత త్రైమాసిక సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను, సాధించిన ప్రగతిని లీడ్ బ్యాంకు మేనేజర్ వి.శర్మ జిల్లా కలెక్టర్ వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ మొత్తం రుణ ప్రణాళిక లో మార్చ్ 2023 నెలాఖరు నాటికి రూ.70,769 కోట్లు పంపిణీ తో 266 శాతం ప్రగతి

(మిగతా 2లో)

ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ మిశ్రా పదవి పొడిగింపును రద్దు చేసిన సుప్రీం

దేశవ్యాప్తంగా విపక్షాల్ని కేంద్రం ఈడీ సాయంతో టార్గెట్ చేస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్న వేళ సుప్రీంకోర్టు ఇవాళ సంచలన తీర్పు ఇచ్చింది. ఈడీ డైరెక్టర్ ఎస్కే మిశ్రా పదవీకాలం పొడిగిస్తూ కేంద్రం తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. చట్టప్రకారం ఇది చెల్లదని స్పష్టం చేసింది. ఇది 2021లో తాము ఇచ్చిన తీర్పును ఉల్లంఘించేలా ఉందని తెలిపింది. జూలై 31లోగా మిశ్రాతో రాజీనామా చేయించాలని కేంద్రాన్ని ఆదేశించింది.

కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ అయిన ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసుల్ని ప్రధానంగా దర్యాప్తు చేస్తోంది. ఈడీ ప్రధానంగా విపక్షాల్ని టార్గెట్ చేస్తూ వరుసగా కేసులు నమోదుచేయడం, అరెస్టు చేయడం చేస్తోందని విపక్షాలు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో ఈడీ పరిధిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. ఆయా పిటిషన్లను తోసిపుచ్చింది. దీనిపై విపక్షాల పోరాటం కొనసాగుతూనే ఉంది. ఇలాంటి తరుణంలో కేంద్రం ఈడీ డైరెక్టర్ ఎస్కే మిశ్రా పదవీకాలం పొడిగిస్తూ ఇచ్చిన ఆదేశాలు వివాదాస్పదం అయ్యాయి.

మరోవైపు విచారణ సందర్భంగా కేంద్రం సైన్యానికి సంబంధించిన ఆర్థిక అక్రమాలపై సమీక్ష నిర్వహిస్తున్న వేళ వెంటనే ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ చీఫ్ ను పదవి నుంచి తప్పిస్తే సమన్యయం వస్తాయని అభ్యంతరం తెలిపింది.దీనిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఆయన్ను ఈ నెల31 వరకూ పదవిలో కొనసాగించేందుకు అభ్యంతరం లేదని పేర్కొంది. అలాంటి మరో అధికారిని

(మిగతా 2లో)

ఎమ్మెల్యే వాసుపల్లిచే ఆర్థిక సహాయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): మంగళవారం విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో 35వార్డ్ కట్టపాకలు, పూర్ణమార్కెట్ దగ్గరలో నివసించే వైస్సార్సీపీ కార్యకర్త కర్రి పీర్రాజు కుమారుడు కర్రి చంద్ర దేవ్ 6నం" గత కొన్ని రోజులు క్రితంనుండి హార్ట్ స్ట్రోక్ భాధపడుతున్నారని ఏంఐయో గ్రామ్ టెస్ట్ చేయించుకోటానికి కూడా ఇబ్బందిగా ఉండని వైస్సార్సీపీ నాయకుల ద్వారా తెలియగానే నేడు ప్రజాదర్బార్ లో వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి టెస్ట్ ఖర్చులకు నిమిత్తం తన సొంత నిధుల నుండి రూ.5,000/- లు ఆర్థిక సహాయం చేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్. ఈ కార్యక్రమంలో

(మిగతా 2లో)

బిల్లులు ఇప్పిస్తాం...పనులు చేయండి : కాంట్రాక్టర్లకు బొత్స హామీ

విజయనగరం: బిల్లులు ఇప్పించే బాధ్యత పూర్తిగా మాదే. వెంటనే పనులు ప్రారంభించి పూర్తిచేయండి. బిల్లులు ఆలస్యం అయితే మమ్మల్ని అడగండి..... అని కాంట్రాక్టర్లకు మంత్రి బొత్స సత్యనారాయణ హామీ ఇచ్చారు. రాజాం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై నాలుగు మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశాన్ని రాజాంలో మంగళవారం నిర్వహించారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణంపై ముందుగా సమీక్షించారు. వాటి నిర్మాణ ప్రగతిని ఆయా శాఖల అధికారులు మంత్రికి వివరించారు. సిమ్మింటు, ఇసుక సరఫరాపై, పెండింగ్ బిల్లులపై మంత్రి ఆరా తీశారు. సిమ్మింటు సరఫరా, న్యాయ వివాదాలపై సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడారు. గడప గడపకు మన ప్రభుత్వం, జలజీవన్ మిషన్ పనులు, రాజాంలో రహదారి విస్తరణ పనుల ప్రగతిపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ భవనాల నిర్మాణాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాంశగా తీసుకుందన్నారు. పీటికి బిల్లులు ఎక్కడా పెండింగ్ లేవని చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పూర్తయిన భవనాలన్నిటినీ ఈ నెలాఖరులోగా యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని ఆదేశించారు. కొత్త భవనాల్లోనే సచివాలయాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రగతిలో ఉన్న భవనాల పనులను సెప్టెంబరులోగా పూర్తి చేయాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం పనులకు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా బిల్లులు పెండింగ్‌లో లేవని అన్నారు. రాజాం రోడ్ల విస్తరణ పనులపై ఆసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బి, మున్సిపల్, విద్యుత్ అధికారులు క్షేత్రస్థాయిలో రహదారుల తనిఖీ నిర్వహించి, రెండు రోజుల్లోగా సమగ్ర నివేదికను తమకు అందజేయాలని ఆదేశించారు. జలజీవన్ మిషన్ కు సంబంధించి కొత్త ఎస్ఎస్ఆర్ రేట్లతో అంచనాలను రూపొందించి, టెండర్లు పిలవాలని మంత్రి సూచించారు.

అంతకుముందు ఎంపి బెల్లాన చంద్రశేఖర

(మిగతా 2లో)

మార్గదర్శి చందాదారులకు సీఐడీ నోటీసులు !

ఏపీలో మార్గదర్శి కేసు ఇవాళ మరో మలుపు తిరిగింది. ఇప్పటివరకూ మార్గదర్శి కేసులో ఎండీ శైలజా కిరణ్, రామోజీ గ్రూప్ అధినేత రామోజీరావుకు నోటీసులు జారీ చేసి విచారణ చేసిన సీఐడీ అధికారులు ఇవాళ చందాదారులకు కూడా నోటీసులు ఇవ్వడం మొదలుపెట్టారు. దీంతో మార్గదర్శిలో చిట్టీ కు చందాలు కట్టిన వారు కూడా చిక్కుల్లో పడినట్లయింది. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి చిట్టీ వేసిన వారికి సీఐడీ నోటీసులు పంపిస్తున్నాయి.

మార్గదర్శి కేసు దర్యాప్తులో భాగంగా కోటి రూపాయలకు పైగా నగదు రూపంలో చందాలు కట్టిన చందాదారులకు నోటీసులు జారీ చేస్తున్నట్లు సీఐడీ ఇవాళ ఓ ప్రకటన విడుదల చేసింది. రిజర్వ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వ సర్కులర్ల ప్రకారం నిబంధనలు ఉల్లంఘించి కోటి రూపాయలకు మించి నగదుతో చిట్టీ వేసిన వారికి నోటీసులు జారీ చేస్తున్నట్లు సీఐడీ తెలిపింది. ఇలా కోటి రూపాయలకు పైగా చిట్టీ వేసిన వ్యక్తిగత చందాదారులకు మాత్రమే నోటీసులు ఇస్తున్నట్లు పేర్కొంది.

కోటి రూపాయలకు పైగా నగదు రూపంలో చిట్టీ వేసిన చందాదారుల లావాదేవీల చట్టబద్ధతను నిర్ధారించుకునేందుకు వారికి నోటీసులు జారీ చేస్తున్నట్లు సీఐడీ ప్రకటించింది. మనీలాండరింగ్, ఆర్థిక అక్రమాలు, అక్రమ కార్యకలాపాల నియంత్రణకు అర్జీల, సీఐడీటీ జారీ చేసిన నిబంధనల ఆధారంగానే ఈ నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపింది. దేశంలో నగదు లావాదేవీల చట్టబద్ధతను నిర్ధారించుకునేందుకు ఆర్థిక ఈ నిబంధనలు పెట్టినట్లు సీఐడీ చెబుతోంది. సీఐడీటీ సైతం తాజాగా ఇలాంటి మార్గదర్శకాలనే జారీ చేసిందని గుర్తుచేసింది.

ఇలా కోటి రూపాయలకు పైగా నగదు లావాదేవీలతో చిట్టీ కొని నోటీసులు అందుకున్న చందాదారులు తమ విచారణకు సహకరించాలని సీఐడీ కోరింది. అక్రమాలకు పాల్పడిన వారిని పట్టించేందుకు వీలుగా వారు సీఐడీకి సహకరించాలని కోరారు. ప్రజాప్రయోజనాల పరిరక్షణకు, ఆర్థిక అక్రమాల నియంత్రణకు సీఐడీ కట్టుబడి ఉందని ఈ ప్రకటనలో తెలిపింది. మార్గదర్శి కేసులో నిష్పాక్షిక దర్యాప్తు చేసి చర్యలు తీసుకునేందుకు సీఐడీ కట్టుబడి ఉందన్నారు. సీఐడీ ఛీఫ్ సంజయ్ అనారోగ్యంతో తప్పుకోవడంతో ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టిన ఏపీఎస్ఆర్ అంజనేయులు పేరుతో ఈ ప్రెస్ నోట్ విడుదలైంది.

స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశం

ఉపముఖ్యమంత్రి (పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) బూడి ముత్యాలనాయుడు, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, పర్యాటకశాఖ మంత్రి ఆర్ కె రోజా, వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఏపీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, రెవెన్యూ, పర్యాటకశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి సాయి ప్రసాద్, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కె విజయానంద్, జీవీఎంసీ కమిషనర్ ప్రవీణ్ కుమార్, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, మార్కెటింగ్, సహకారశాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ ముఖ్యకార్యదర్శి కె సునీత, పరిశ్రమలశాఖ కమిషనర్ ప్రవీణ్ కుమార్, ఎన్ఆర్ఈడీసీఏపీ వీసీ అండ్ ఎండీ ఎస్ రమణారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

నర్సీపట్నం, (విశాఖ సమాచారం): అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్ అన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ 24 వార్డులో రెండో రోజు మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ఆడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి నాలుగేళ్ల పాలనలో ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను అమలు చేసిందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా, అవినీతి రహితంగా నేరుగా లబ్ధిదారుల ఆకౌంట్‌లోకి నగదు బదిలీ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారులంతా సీఎం జగన్‌కు అండగా ఉండాలన్నారు. . ఈ వార్డులో ప్రజలు రోడ్లు, కల్వర్టు , కావాలని కోరగా వాటి మంజూరుకు ఎమ్మెల్యే గణేష్

(మిగతా 2లో)

వాట్సప్ పింక్ టిక్‌లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తిరుపతి, (విశాఖ సమాచారం): రోజురోజుకీ టెక్నాలజీ అభివృద్ధి చెందుతూ సరికొత్త ఫీచర్స్, అప్డేట్ తో మొబైల్స్, యాప్స్ అప్డేట్ అవుతూ ఉంటాయి. ఇదే అదునుగా భావించి సైబర్ నేరగాళ్లు వాట్సప్ పింక్ అనే లింకును వాట్సాప్ యూజర్లకు పంపిస్తారు. పొరపాటున ఆ లింకును క్లిక్ చేయగానే వాట్సప్ అప్డేట్ అవుతున్నట్లు గ్రీన్ కలర్ వాట్సాప్ లోగో బ్యాక్ గ్రౌండ్ పింక్ కలర్ లోకి మార్పు చెందుతుంది. అప్పటి నుండి మొబైల్ లో ఉన్న ఫోటోలు, వీడియోలు, కాంటాక్ట్ నెంబర్లు, బ్యాంకు వివరాలు, ఇతరత్రా వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చేరుతాయి. అనంతరం రిజిస్ట్రేషన్ కోసం అంటూ వ్యక్తిగత వివరాలను సేకరించి మొబైల్ నెంబర్ కు ఓటిపి ని సైబర్ నేరగాళ్లు పంపుతారు. మెసేజ్ వచ్చిన ఓటీపీని మొబైల్ నందు ఎంటర్ చేయగానే మన మొబైల్ పూర్తిగా సైబర్ నేరగాళ్ల చేత రిమోట్ కంట్రోల్ యాక్సెస్ చేయబడుతుంది, మీ మొబైల్ మీ నియంత్రణ కోల్పోయి సైబర్ నేరగాళ్ల చేత నియంత్రించబడుతుందని తెలిపారు.

తర్వాత గంటల వ్యవధిలోనే బ్యాంకు అకౌంట్ లో ఉన్న నగదు మాయం అవుతూ వస్తుంది. మీ కాంటాక్ట్ నెంబర్లకు తరచుగా పింక్ వాట్సప్ లింక్ ఫార్వర్డ్ చేయబడుతూనే ఉంటుంది. మీ కాంటాక్ట్ నెంబర్లలో వాట్సప్ వాడే మొబైల్ యూసర్లు అందరికీ వాట్సప్ పింక్ లింకు క్లిక్ చేసేంతవరకు ఫార్వర్డ్ అవుతూనే ఉంటుంది అన్నారు.

ప్రజలు ఎవరైనా ఈ తరహాలో మోసపోయి ఉంటే వెంటనే గోల్డెన్ అవర్ లోగా సైబర్ సెల్ కంప్లెంట్ నెంబర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి లేదా తిరుపతి సైబర్ సెల్ పోలీస్ వారికి ఫిర్యాదు

(మిగతా 2లో)

సాగర్ కాల్వలోకి దూసుకెళ్లిన పెళ్లి బస్సు: ఏడుగురు మృతి

ప్రకాశం: ప్రకాశం జిల్లాలో దాటాక ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దర్శి సమీపంలో సాగర్ కాల్వలోకి పెళ్లి బృందం బస్సు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందగా, 18 మంది గాయపడ్డారు. బస్సు పాదిలి నుంచి కాకినాడ వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 35 నుంచి 40 మంది ఉన్నట్లు సమాచారం. పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు. వివాహ రిసెప్షన్ కోసం కాకినాడ వెళ్లేందుకు పెళ్లి బృందం ఆర్టీసీ బస్సును అద్దెకు తీసుకుంది. డ్రైవర్ నిద్ర మత్తు కారణంగా ఈ ఘటన జరిగినట్లుగా అనుమానిస్తున్నారు. మరణించిన వారు పాదిలి గ్రామానికి చెందిన అబ్బల్ అజీజ్(65),అబ్బుల్ హని(60),షేక్ రమీజా (48),ముల్లు నూర్జహాన్ (58), ముల్లు జానిబేగం(65),షేక్ షబీనా(35),షేక్ హీనా(6)గా గుర్తించారు.తీవ్రంగా గాయపడిన ముగ్గురిని ఒంగోలు ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలిని ఎస్పీ మలికా గార్గ్ పరిశీలించారు. మృతురాలు షేక్ రమీజా భర్త బెంగళూరులో డీఎస్పీగా పని చేస్తున్నారు. ఆయన బస్సులోకాకుండా కాకినాడ నుంచి బయల్దేరి వెళ్లడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

రోడ్డు ప్రమాద ఘటనపై సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలకు తోడుగా నిలవాలని అధికారులను ఆదేశించారు.

పంచాంగం
బుధవారం 12-07-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మఋతువు
ఆషాఢ మాసం
తిథి : బ. దశమి రా. 08.33
నక్షత్రం : భరణి రా. 10.59
వర్జ్యం : ఉ. 08.46 ల 10.20

అరుణాచలం గిరి ప్రదక్షిణకు ప్రతి పౌర్ణమికి ప్రత్యేక బస్సులు

హైదరాబాద్: తమిళనాడులోని అరుణాచలేశ్వరుని గిరిప్రదక్షిణం చేయాలనుకునే భక్తుల సౌకర్యార్థం ప్రతి పౌర్ణమికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని %మ=ంజ% నిర్ణయించింది. గురు పౌర్ణమి సందర్భంగా జూలై 3న గిరి ప్రదక్షిణకు తొలిసారిగా నడిపిన సూపర్ లగ్జరీ బస్సులకు భక్తుల నుంచి మంచి స్పందన రావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతి నెలలోని పౌర్ణమికి రద్దీని బట్టి హైదరాబాద్‌ నుంచి అన్ని జిల్లా కేంద్రాల నుంచి ప్రత్యేక బస్సులను నడిపేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండీ సజ్జనార్ తెలిపారు.

10 రోజుల ముందు ఆన్‌లైన్లో టికెట్లు..

అరుణాచలేశ్వరుని గిరి ప్రదక్షిణం ప్రారంభమయ్యే 4 గంటల ముందుగానే భక్తులను అక్కడికి చేర్చునున్నట్లు వెల్లడించారు. ప్రతి పౌర్ణమికి 10 రోజుల ముందుగా భక్తులు ఆన్‌లైన్‌లో అరుణాచల గిరి ప్రదక్షిణ బస్సు టికెట్లను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల నుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరుతాయి. ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనానంతరం అరుణాచలానికి చేరుకుంటాయి. గిరి ప్రదక్షిణం పూర్తయిన తర్వాత అదే రోజు సాయంత్రం వెల్లూరులోని గోల్డెన్ టెంపుల్‌ను దర్శించుకున్న అనంతరం తిరుగుపయనం కానున్నాయి.

అవసరమైతే ఏసీ బస్సులు..

టీఎస్ఆర్టీసీ గురుపౌర్ణమి సందర్భంగా తొలిసారి అరుణాచల గిరి ప్రదక్షిణానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులకు భక్తుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. మొదట ఒక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేయగా.. నిమిషాల్లో సీట్లన్నీ బుకింగ్ అయ్యాయి. దీంతో రద్దీని బట్టి సర్వీసులను పెంచినట్లు సజ్జనార్ తెలిపారు. మొత్తంగా 32 సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేసి.. దాదాపు 1100 మందిని సురక్షితంగా అరుణాచలానికి తీసుకెళ్లినట్లు వివరించారు. భక్తుల నుంచి మంచి స్పందన రావడంతో ఇకపై ప్రతి నెల పౌర్ణమికి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు. అవసరమైతే ఏసీ బస్సులను సైతం నడిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి పౌర్ణమికి 10 రోజుల ముందుగా సంస్థ అధికారక వెబ్‌సైట్ http://tsrtconline.in ను సందర్శించి ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చని సూచించారు. పూర్తి వివరాలకు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని కోరారు.

మాకిరెడ్డి దేముడు సేవలు స్ఫూర్తిదాయకం

నర్సీపట్నం, (విశాఖ సమాచారం): సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ మాకిరెడ్డి దేముడు సేవలు స్ఫూర్తిదాయకమని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ జెవి.సత్యనారాయణమూర్తి అన్నారు. మంగళవారం రైతు సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ రావు జగ్గారావు అధ్యక్షతన నర్సీపట్నం శ్రీకృష్ణప్యాలెస్‌లో మాకిరెడ్డి దేముడు సన్మాన సభ నిర్వహించారు. ఈ సన్మాన సభలో ముఖ్య అతిథిగా హాజరైన సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లా పలు ప్రాంతాలలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐగా నాటి నుండి ఉద్యమ స్ఫూర్తిని పొంది వర్గ రహిత సమాజ స్థాపనకై పోరు బాటను ఎంచుకున్న హీరు స్వభావి కామ్రేడ్ మాకిరెడ్డి దేముడు అన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై సుమారు 52 సంవత్సరాల నుండి నిర్భీతంగా పోరాటాలు చేశారు ఆయన వయసు 92 సంవత్సరాలు అయినా కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలు సోవియట్ సమాజం కోసం అంకితమైన భావనతో నేటికీ కొనసాగుతూనే ఉన్నారన్నారు. అనకాపల్లి జిల్లా సిపిఐ జిల్లా సమితి, ప్రజా సంఘాలు లు నాయకులు, సీనియర్ జర్నలిస్టుల సత్యనారాయణ, రాము సిపిఐ ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శులు బాలేపల్లి వెంకటరమణ, ఎమ్.పైడిరాజు, పాట్రిక సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామపంచాయితీ మూడు దశాబ్దాల పాటు ఏకగ్రీవంగా ఎన్నికై ప్రథమ పౌరుడిగా ఎన్నో సేవలు అందించి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐతో పోరాటాలు చేసిన కామ్రేడ్ మాకిరెడ్డి దేముడు ఉద్యమ స్ఫూర్తితో పని చేయాలని ఘనంగా సన్మానం చేసి వక్తలు కొనియాడారు. ఉమ్మడి విశాఖ జిల్లా సిపిఐ కార్యవర్గ సమితి సభ్యులు ప్రజా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆడారి వారి తోడపెద్దు అంత్యక్రియలు

అనకాపల్లి, (విశాఖ సమాచారం): అనకాపల్లిలో ప్రసిద్ధి చెందిన ఆడారి వారి సేవ గడితోడపెద్దు మంగళవారం శివైక్యం చెందింది. అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో ఏ శుభకార్యమైన ఈ తోడపెద్దు సేవ నిర్వహించి తోడ పెద్దను సింహాద్రి అప్పన్నగా కొలుస్తుంటారు. తాడుపెద్దు సేవ నిర్వాహకులు ఆడారి నాగభూషణ కుటుంబ సభ్యులు పట్టణ పురవీధులలో తోడపెద్దను సేవలతో బ్యాండ్ మేళాలతో ఊరేగింపు నిర్వహించి సాయంత్రం స్థానిక పెదరామస్వామి కోవెల వద్దనున్న స్థలములో అంత్యక్రియలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తలపించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.

త్వరలో డిఎస్‌సి నోటిఫికేషన్

విజయనగరం: ఉపాధ్యాయుల ఖాళీల భర్తీకి త్వరలో డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. దీనికి సంబంధించిన పైలు ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉందని వెళ్లడించారు. రాజాంలో ఆయన ఎలేకలుతో మాట్లాడుతూ, వలంటీర్ల పట్ల జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. వాటికి ఏది పట్టే అది మాట్లాడటం నబబు కాదని అన్నారు. రాజకీయాల్లో విమర్శలు విధానపరంగా, సంస్కారవంతంగా ఉండాలే తప్ప, ఇటువంటి తప్పుడు వ్యాఖ్యలు సరికావని అన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

జైపూర్ రాజా విగ్రహాన్ని జీర్ణోద్ధారణ ప్రతిష్ఠించండి

సమావేశమైన జీవీఎల్ తరువాత మాట్లాడుతూ విశాఖలో దేశంలోనే మొదటిసారిగా ఎంఐయే, న్యూ క్లియర్ ఫిజిక్స్ వంటి ఉన్నత విద్యలకు పునాది వేసిన వ్యక్తి రాజా విక్రమ్ దేవ్ వర్మ అని జీవీఎల్ కొనియాడారు.

ఇంకా ఎన్నో విద్యాలయాలకు, దేవాలయాలకు గొప్ప విరాళాలిచ్చి తరాలపాటు గుర్తుంచుకోవాల్సిన రాజా విక్రమ్ దేవ్ వర్మ విగ్రహాన్ని ఆర్కేబీచ్ రోడ్‌లో ప్రతిష్ఠించడానికి అనువైన స్థలాన్ని కేటాయించామని రాజధంశీకులు ఎంతోకాలంగా విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని,ఇకనైనా నిర్లక్ష్యం వీడి వెంటనే రాజావారి విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి అనవరమైన స్థలాన్ని ఆర్కేబీచ్ రోడ్‌లో కేటాయించాలని జీవీఎల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తద్వారా విశాఖకు మేలు చేసిన వారిలో ప్రముఖంగా గుర్తుంచుకోవలసిన రాజావారి ఔనత్యాన్ని తరాలపాటు విశ్వవిద్యాలయంలో చదివే ప్రతి ఒక్క విద్యార్థికి, విశాఖ వాసులకు గుర్తు చేసినట్లు అవుతుందని ఎంపీ జీవీఎల్ అన్నారు.

ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు వివిధ రుణాలు అందించాలి

సాధించినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రుణాల నిమిత్తం రూ.3,999 కోట్లు లక్ష్యానికి గాను రూ.5,554 కోట్లతో 139 శాతం , ప్రాధాన్య రంగాలకు సంబంధించి రూ.13,758 కోట్ల లక్ష్యానికి గాను రూ. 16,629 కోట్లు పంపిణీ తో 121 శాతం, అప్రాధాన్యత రంగాలకు రూ.12,876 కోట్ల లక్ష్యానికి గాను రూ. 54,140 కోట్లు రూపాయలతో 420 శాతం ప్రగతి సాధించినట్లు పేర్కొన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ రంగానికి 7,503 కోట్ల లక్ష్యానికి గాను రూ. 10,072 కోట్లు రూపాయలతో 134 శాతం ప్రగతి సాధించినట్లు పేర్కొన్నారు . వివిధ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలు రుణ వితరణలను కలెక్టర్ సమీక్షించారు. విశాఖపట్టణం జిల్లా యొక్క అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ , ప్రైవేటు రంగ బ్యాంకులు తమ శాఖలను విస్తరించాలని ఆదేశించారు . జిల్లాలో అర్హులైన వారందరికి ఇళ్లు మంజూరు గావించడం జరిగిందని, వారికి ఇళ్ళు నిర్మాణాలను పూర్తి గావించడంలో రుణాలను మంజూరు చేసి బ్యాంకర్లు సహకరించాలని అన్నారు. ఇన్‌సెంస్ తదితర సంస్థలు జిల్లాలో తమ శాఖలను విస్తరించినందువల్ల దానికి తగు బ్యాంకింగ్ సర్వీసుల ఏర్పాట్లు చేయవలసిందిగా , అదేవిధంగా %ఎంఎవ% రుణాలు మంజూరులో ముందుండాలని అన్నారు. డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్ జనరల్ మేనేజర్ యొక్క సహకారంతో ఈ రుణ లు పెంపొందించాలని కోరారు. భవిష్యత్తులో తలనరి ఆదాయం రెట్టింపు అయ్యే అవకాశాలు దృష్టిలో పెట్టుకొని బ్యాంకింగ్ సర్వీసులు పెంచడం ద్వారా పెంపొందించవలసిన్నారు.కొందరు బ్యాంకర్లు వెనుకబడి ఉన్నారని, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు రుణాలు అందించడానికి ప్రైవేటు బ్యాంకులకు ఎటువంటి పరిమితులు లేవని అన్నారు. ప్రతి ప్రైవేట్ బ్యాంకు ఎస్.ఎల్.బి.సి మార్గదర్శకాలు తప్పక పాటించాలని అన్నారు. రాష్ట్రంలో గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ తరువాత విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ఆసక్తితో ఉన్నాయని వాటి అన్ని అవకాశాలను బ్యాంకర్లు అందిపుచ్చుకోవాలని అన్నారు. రానున్న పదేళ్లు కాలంలో విశాఖలో పెద్ద ఎత్తున ఆర్థిక వృద్ధి జరిగే అవకాశం ఉందని అన్నారు. పరదీప్ పాలెం, మధురవాడ ప్రదేశాలలో ఐటి పరిశ్రమలు అధికంగా వస్తున్నందున బ్యాంకులు తమ యొక్క బ్రాంచిలు అవసరమైన చోట ఏర్పాటు చేయాలన్నారు.

అదే సమయంలో ప్రజా సంక్షేమ పథకాలు కూడా రుణాలు వివిధిగా అందించి బ్యాంకర్లు సహకరించాలని కోరారు. అదే విధంగా జగనన్న తోడు వంటి పథకాల క్రింద చిరు వ్యాపారులకు అర్హత సహకారాన్ని అందించాలని, ఈ విషయంలో బ్యాంకర్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారుల సహకారాన్ని తీసుకోవాలన్నారు. అగ్రికల్చర్ మరియు నాబార్డు స్కీంల క్రింద వ్యవసాయదారులు , మత్స్యకారులు మరియు పాడి రైతులను ఎంపిక చేసి పథకాల మంజూరులో ఎదురయ్యే సమస్యలను బ్యాంకర్లు అధికారులతో చర్చించి వాటిని నివృత్తి చేసుకుని లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చాలన్నారు. జిల్లాలో బ్యాంకింగ్ సేవలు ప్రజలకు మరింతగా చేరేందుకు అవసరమైన అదనపు బ్రాంచిలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. లబ్ధి దారులకు మంజూరు చేసిన రుణ వివరాలు వ్యవసాయ, డీఆర్డీఏ , జీవీఎంసీ తదితర శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. గ్రామాలలో రైతుల కోసం రుణ మేళాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాడి రైతులను గుర్తించి కేసిసి రుణాలను అందించాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణకు రైతులకు రుణాలు అందించాలని అన్నారు. ఫిష్ ఆంధ్ర లబ్ధిదారులకు అవసరమైన రుణాలు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రతి వ్యాపారి వివరాలు సేకరించి డిజిటల్ వివరంలో లావాదేవీలు నిర్వహించే విధంగా బ్యాకర్లు కృషి చేయాలని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారుల సహకారం తీసుకోవాలని తెలిపారు .

తదుపరి కలెక్టరు ఎమ్.ఎస్.ఎం.ఇ, ముద్ర లోన్స్, స్టాండ్‌అప్ ఇండియా, పీ.ఎం స్వనిధి, పీఎంఈజీపీ తదితర రుణాలకు గాను బ్యాంకుల వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరిత గతిన మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ జిల్లాలో ఏపీ టిడ్కో ఇండ్ల మంజూరుకు లబ్ధిదారులకు వివిధిగా రుణాల అందించి సహకరించాలని అన్నారు. ఇప్పటివరకు కొన్ని బ్యాంకులు ఒక్క దరఖాస్తు కూడా తీసుకోలేదని దీనిపై కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ ఆసనం వ్యక్తం చేశారు. ప్రజలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇండ్లకు తమ వంతుగా రుణాలు అందించి పేదలకు సహకరించాలని అన్నారు . దబ్బందు, సత్యనారాయణపురం లేఔట్లలో ఇండ్లు వచ్చే నెలలో ప్రారంభించే అవకాశం ఉందని, లబ్ధిదారులకు బ్యాంకులు రుణాలు అందించి సహకరించాలన్నారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్ డి ఓ పూర్ణిమ మాట్లాడుతూ udyam assist platform ద్వారా రుణాలన్నీ ఒక క్రాటి మీదకు తీసుకొచ్చి బ్యాంకుల ద్వారా రుణ మంజూరులో తమ సహాయ సహకారాలు అందించాలని డిజని జనరల్ మేనేజరీకి విజ్ఞప్తి చేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించిన క్విజ్ కార్యక్రమాలలో రాష్ట్రస్థాయి కి సెలెక్ట్ అయినటువంటి జడ్పీహెచ్ ఎస్ చిట్టివలస స్కూల్ విద్యార్థులకు ఈ సమావేశం, అభినందనలు తెలుపుతూ ఈనెల 14వ తారీఖున విశాఖపట్టం జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు శు భాకాంక్షలు అందజేశారు.

ఈ సమావేశంలో ఎల్.డి.ఎం వి.ఎస్. శర్మ, ఆర్.బి.ఐ ఎల్ డి ఓ పూర్ణిమ , నాబార్డ్ డి డి ఎం సమంత్, ఎస్ ఎల్ బి సి ఏ పివి మేనేజర్ శ్రీనివాస్ డిఆర్డిఏ పి.డి కోటాబాబు , జి.వి.ఎం.సి యు.సి.డి పిడి పాపి నాయుడు, వ్యవసాయ శాఖ అధికారి అప్పల నాయుడు, జెడి పశుసంవర్ధక శాఖ డా.రామకృష్ణ, జెడి మత్స్యశాఖ, పలువురు జిల్లా అధికారులు, బ్యాంకర్లు ఈ సమావేశాని హాజరైయ్యారు.

ఎన్టీపీసీ మింత్ర రైతులకు ఈడీ నోటీసులపై రద్దు చేసిన సుప్రీం

ఈడీ ఛీఫ్ గా ఎంపిక చేయాలని సూచించింది. వాస్తవానికి 2018 నవంబర్ లో మిత్రా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చీఫ్‌గా నియమితులయ్యారు. రెండేళ్ల తర్వాత ఆయన 60 ఏళ్ల పూర్తికావడంతో పదవీ విరమణ చేయాల్సి ఉంది. కానీ 2020 నవంబర్ లో కేంద్రం ఆయన పదవీకాలం పొడిగించింది.

సంజయ్ మిత్రా పదవీకాలంలోనే ఈడీ ఎక్కువగా విమర్శల పాలైంది. ఈడీ తీరుపై ఇప్పటికే పలు విపక్ష ప్రాంతీయ పార్టీలు, ప్రభుత్వాలు అసంతృప్తిగా ఉన్నాయి. కేంద్రం ఈడీ సాయంతో తమను టార్గెట్ చేస్తోందని గుర్రుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులతో ఈ నెలాఖరులోగా ఆయన తప్పుకోవడం ఖాయమైంది. అయితే కేంద్రం మరో అధికారిని నియమించేందుకు ప్రక్రియ చేపట్టాల్సి ఉంది.

ఎమ్మెల్యే వాసుపల్లిచే ఆర్థిక సహాయం

ఎమ్మెల్యే తో పాటు SKML చైర్మన్ కొల్లి సింహాచలం, 35వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు, 30వార్డ్ ప్రెసిడెంట్ దశమంతుల మాణిక్యాల రావు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు జెహర్ వెంకటరత్నం, లండా రమణ, ఆడిషిష్ణు, బాబ్జి, పాటోజీ నాని, సతీష్, గుజరాపు రవి, రామరాజు, సాగర్, సురేష్, సలీం, దుర్గా, క్రావణి, సచివాలయం కన్వీనర్స్, గృహకారదులు, వైస్సార్సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు ఇప్పిస్తాం...పనులు చేయండి : కాంట్రాక్టర్లకు బొత్స హామీ

మాట్లాడుతూ, రాజాం నియోజకవర్గం విజయనగరం జిల్లాలో విలీనం అయిన తరువాత, అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకున్నాయని అన్నారు. ప్రజాప్రతినిధులంతా అభివృద్ధికి కృత నిశ్చయంతో పనిచేస్తున్నారని చెప్పారు.

రాజాం శాసనసభ్యులు కంబాల జోగులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేస్తూనే, అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. దీనిలో భాగంగా పెద్ద ఎత్తున గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాన్ని చేపట్టారని, రహదారులు ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారని అన్నారు. ఈ పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని కోరారు.

ఎంఎల్ఏ కంబాల జోగులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జెడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్సి పాలవలస విక్రాంత్, శ్రీకాకుళం జెడ్పి వైస్ ఛైర్మన్ జగన్ మోహనరావు, ఆర్డీఓ ఎం.అప్పారావు, జిల్లా అధికారులు, ఎలుగు మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, కార్పొర్లు, ఎంపిడిఓలు, ఇతర మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బోదపాటి సుబ్బలక్ష్మి, వైస్ ఛైర్మన్‌లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, కౌన్సిలర్లు నిరసపల్లి నాని, కమిషనర్ కనకరావు, తహశీల్దార్ అన్నాశేరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వాట్సప్ పింక్ టికెట్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చేసినట్లయితే సకాలంలో బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు.

దయచేసి ప్రజలు గమనించవలసిన విషయం ఏమిటంటే వాట్సప్ వంటి యాప్స్ ఏవైనా ఆఫ్లేట్స్ అయితే ప్లే స్టోర్ యాప్ స్టోర్ నందు మాత్రమే పొందుపరచబడి ఉంటాయో..తప్ప ఈ విధంగా లింకు పంపించడం వంటివి జరగవని గ్రహించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మీరు అప్రమత్తంగా ఉంటూ మీ కుటుంబ సభ్యులను మీ స్నేహితులను కూడా అప్రమత్తం చేస్తూ సైబర్ నేరగాళ్ల ఉచ్చులు పడకుండా జీవించాలని జిల్లా ఎస్పీ శ్రీ వి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్., గారు తిరుపతి జిల్లా ప్రజలకు సూచించారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 12-07-2023

ప్రకృతి వ్యవస్థ

ఒక సంస్థ సక్రమంగా పని చెయ్యడం కోసం ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, సెక్రెటరీలు... ఇలా అనేక పదవులను క్రమబద్ధంగా ఏర్పరచి, తన కార్యకలాపాలను సజావుగా సాగిస్తుంది. అదే విధంగా ఈ సృష్టి పరిణామక్రమంలో మానవ సృష్టికి ముందుగానే అనేక శక్తులను సృష్టికర్త అయిన అదిశక్తి సృష్టించింది. అందులో భాగమే పంచ మహా భూతాలు. అవే భూమి, అగ్ని, వాయువు, జలం, ఆకాశం. ఈ పంచ మూలకాలలోనే మానవ శరీరంలో అంతర్గతంగా ఉన్న సూక్ష్మ శరీరంలోని ఆరు చక్రాలు రూపొందుతాయి. భూతత్వంతో మూలాధార చక్రం, అగ్నితత్వంతో స్వాధిష్ఠాన చక్రం, చలతత్వంతో నాభి చక్రం, భవసాగరం, వాయుతత్వంతో అనాహత చక్రం, ఆకాశతత్వంతో విశుద్ధి చక్రం, అగ్ని (కాంతి) తత్వంతో ఆజ్ఞాచక్రం తయారవుతాయి. ఈ చక్రాలే అధిష్ఠాన దేవతలు అధిష్ఠించే ఆసనాలుగా ఉపయోగపడతాయి.

మనలోని శక్తి కేంద్రాలను తయారు చేసే ఈ మూలకాలను సహజయోగ సాధన ద్వారా మనం పరిరక్షించుకోవచ్చు. అదుపులో పెట్టుకోవచ్చు. సమతుల్యంగా ఉంచుకోవచ్చు. వాటినిబట్టి అనుసంధానం చేసుకోవచ్చు. సహజ యోగంలో ధ్యాన స్థితిలో ఉన్నప్పుడు... కుండలిని జాగృతమై, పైకి వెళ్ళి, బ్రహ్మరంధ్రాన్ని ఛేదించి, సహస్రారాన్ని చేరుకున్నప్పుడు... మీరు ఆ పరమాత్మ శక్తితో అనుసంధానం అవుతారు. ఆ బ్రహ్మ చైతన్యం మీలో ప్రవహిస్తుంది. ఆత్మసాక్షాత్కారం పొందుతారు. భగవంతునితో మీకు సంబంధం ఏర్పడుతుంది. అప్పుడు మీలో అంతర్గతంగా... సూక్ష్మ స్థాయిలో జరిగేది ఏమిటంటే, ఈ పంచభూతాలు ఏవీ మూలకాలతో నిర్మితమయ్యాయో అవన్నీ క్రమంగా వాటి సూక్ష్మతత్వాలలోకి కరిగిపోతాయి. ఇవన్నీ మీ పిలుపు కోసం ఎదురుచూస్తూ ఉంటాయి.

మీలోని సమస్యను తొలగించాలని అగ్నిని అడిగితే, వెంటనే అది తీసేస్తుంది. సముద్ర తత్వాన్ని అడిగితే... అది మీ సమస్యను తనలోకి తీసుకుంటుంది. భూమతను ప్రార్థిస్తే... మీ సమస్యలన్నిటినీ తనలోకి గ్రహించుకుంటుంది. పంచభూతాలు మనలోనే ఉన్నాయి. అయితే క్రమం తప్పని ధ్యాన సాధన ద్వారా మాత్రమే వాటిని గుర్తించగలుగుతాం. వాటి సహాయాన్ని పొందగలుగుతాం. ఇలా మనలో సమస్య ఎక్కడుందో ఆ చక్రానికి సంబంధించిన మూలకం వాటిని తనలోకి తీసుకుంటుంది సమస్యను నివారిస్తుంది. అలాగే మొదట బయటకువచ్చేది కాంతి. కాంతి పర్యవసానం తేజస్సు. ఉదాహరణకు ఒక వ్యక్తి ఆత్మసాక్షాత్కారం పొందగానే... అతనిలోంచి వెలువడే కాంతి అతని ముఖంలో ప్రకాశవంతంగా కనిపిస్తుంది. ఆ ముఖంలోని తేజస్సు బయటవారిని ఆకర్షిస్తుంది. అతణ్ణి చూసినవారు ఈ మనిషిలో ఏదో ఒక విశేషం ఉందని అనుకుంటారు. కాంతి తరువాత వెలువడేది వాయువు.

అంటే గాలి. స్థూలంగా అనంతమైన గాలి తాలూకు సూక్ష్మ స్వరూపమే చల్లని వాయు తరంగాలు. మీరు ఆధ్యాత్మికంగా ఉన్నతి చెందేకొద్దీ ఈ సూక్ష్మ తరంగాలు అనుభవంలోకి వస్తాయి. ఆ తరువాతది నీరు. నీటి తాలూకు సూక్ష్మ తత్వం... గట్టిగా ఉండే శరీరాన్ని మృదువుగా చేస్తుంది. చర్మం మెత్తగా, సున్నితంగా అవుతుంది. మీరు మాట్లాడేటప్పుడు, ఎవరికైనా ఏదైనా విషయం వివరిస్తున్నప్పుడు నీటికి ఉన్న ధర్మంలా మీ ప్రసంగం చల్లగా, మృదువుగా, శుద్ధి చేస్తున్నట్టుగా జరిగిపోతుంది. అనంతరం వెలువడేది అగ్ని, వేడి. మీలో కూడా అగ్ని ఉంది. అది చాలా నిశ్చబ్దంగా ఉండే అగ్ని. అది ఎవరినీ దహించదు. కానీ మీలోని మాలిన్యాలనూ, చెడును దహిస్తుంది. అంతేకాదు, ఇతరులలో ఉన్న చెడును కూడా దహిస్తుంది. ఉదాహరణకు... కోపోద్రేకంతో మీ మీదకు ఎవరైనా వచ్చారునుకోండి, మీలో ఉన్న అగ్నితత్వం ద్వారా అతనిలోని కోపం చల్లబడిపోతుంది. అయితే మీరు తప్పులు చేస్తే మాత్రం మిమ్మల్ని అది వదిలిపెట్టదనేది గ్రహించాలి.

చివరిది భూతత్వం. ఇది చాలా ముఖ్యమైనది. అది తల్లిలాంటిది. భూతత్వం మిమ్మల్ని పోషిస్తుంది. మీరు ఆరోగ్యంగా ఎదిగేలా చేస్తుంది. అదే మనలో సూక్ష్మంగా స్థిరపడుతుంది. దీని ద్వారా ఆకర్షణశక్తి కలుగుతుంది. ఇది బాహ్యపరమైనది కాదు. కానీ ఆధ్యాత్మికంగా అందరినీ ఆకర్షిస్తుంది. భూమికి ఆకర్షణ శక్తి లేకపోతే మనం ఇక్కడ నిలబడి ఉండేవాళ్ళం కాదు. భూతత్వం ద్వారా మిగిలిన మాతృత్వ గుణాలైన ఓర్పు, సహనం లాంటివి మనలో సూక్ష్మంగా స్థిరపడతాయి. భూమాతను మనం ఎంత అవమానపరచినా, ఎంత అమర్యాదగా ప్రవర్తించినా భరిస్తుంది, సహిస్తుంది. అందుకనే ఉదయం లేవగానే భూమి మీద కాళ్ళు ఆనించినప్పుడు "అమ్మా! పృథ్వీ మాతా! పవిత్రమైన నీపైన నా పాదాలు మోపినందుకు నన్ను మన్నించు" అని ప్రార్థన చెయ్యాలి. ఇంతటి మహత్తరమైన, సుందరమైన భూమి మీద జన్మించి కూడా మనం ఎన్ని సమస్యలకు గురవుతున్నాం. అంటే మనం భూమాతకు, ఆమె సృష్టించిన ప్రకృతికి, వీటికి ఇవ్వవలసిన గౌరవం, ప్రాధాన్యత ఇవ్వడం లేదని అర్థం. భూకంపాలు, ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ కాలుష్యం లాంటివన్నీ భూమాత శక్తికి ఉన్న ప్రాధాన్యతను తెలుసుకోకపోవడం, భూమాతను దైవశక్తిగా గుర్తించకపోవడం వల్ల జరుగుతున్నాయని చెప్పవచ్చు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

రైల్ కోచ్ రెస్టారెంట్ల కొరకు ఇ-వేలం

(1) టాబు నెం / కాన్ఫిగ్: MSS-WAT-CHE-RCR-16-23-2 (Misc-Static-Services-Rail Coach Restaurant)

వివరణ: ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ నందు శ్రీకాకుళం రోడ్ (CHE) స్టేషన్ వద్ద రైల్ కోచ్ రెస్టారెంట్ స్థాపించుట, ఆపరేషన్, మేనేజ్‌మెంట్ అయిదు సంవత్సరాల కాలం దిర్ఘీకరించుట.

(2) టాబు నెం / కాన్ఫిగ్: MSS-WAT-JDB-RCR-15-23-2 (Misc-Static-Services-Rail Coach Restaurant)

వివరణ: ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ నందు జాజపేటూర్ (JDB) స్టేషన్ వద్ద రైల్ కోచ్ రెస్టారెంట్ స్థాపించుట, ఆపరేషన్, మేనేజ్‌మెంట్ అయిదు సంవత్సరాల కాలం దిర్ఘీకరించుట.

(3) టాబు నెం / కాన్ఫిగ్: MSS-WAT-KRPU-RCR-16-23-2 (Misc-Static-Services-Rail Coach Restaurant)

వివరణ: ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ నందు కోపావురపు బంద్రకి (KRPU) స్టేషన్ వద్ద రైల్ కోచ్ రెస్టారెంట్ స్థాపించుట, ఆపరేషన్, మేనేజ్‌మెంట్ అయిదు సంవత్సరాల కాలం దిర్ఘీకరించుట.

(4) టాబు నెం / కాన్ఫిగ్: MSS-WAT-PVP-RCR-17-23-2 (Misc-Static-Services-Rail Coach Restaurant)

వివరణ: ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ నందు పార్వతీపురం (PVP) స్టేషన్ వద్ద రైల్ కోచ్ రెస్టారెంట్ స్థాపించుట, ఆపరేషన్, మేనేజ్‌మెంట్ అయిదు సంవత్సరాల కాలం దిర్ఘీకరించుట.

టాబు ప్రారంభ వేలి & సమయం: (ఆన్‌లైన్ ఇ-బిడ్డింగ్ ద్వారా) **21.07.2023**ఈ **1130** గంటలు (ప్ర.ఏం. 1 కొరకు), **1140** గంటలు (ప్ర.ఏం. 2 కొరకు), **1150** గంటలు (ప్ర.ఏం. 3 కొరకు) & **1200** గంటలు (ప్ర.ఏం. 4 కొరకు).

కనీస ఏం.పాడుదల: 0.2%

పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్: **http://www.ireps.gov.in**

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వాల్తేరు

PR-334/0/23-24

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జి.వి.యం.సి కమిషనర్ సాయికాంత్ వర్మ తో కలసి వైద్యారోగ్య శాఖ అధికారులతో సీజనల్ వ్యాధులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు (డెంగ్యూ, మలేరియా) పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. సీజనల్ వ్యాధులు సోకకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా పరిసర ప్రాంతాలు ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, అదే విధంగా మన చుట్టు పక్కల ప్రాంతాలు కూడా పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలన్నారు. పూల కుండీలు, కొబ్బరి బొండాలు, టైర్లు, ఖాళీ సీసాలు, ఫ్రిడ్జ్ వెనుక భాగంలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. డెంగ్యూ దోమ మంచినీటిలోనే పుడుతుందని సాయంత్రం వేళ ప్రజలు కిటికీలు మూసుకోవాలని లేదా దోమ తెరలు వాడాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఎ.ఎన్.ఎం లు, ఆశాలు, సచివాలయ సిబ్బందితో పాటు వాలంటీర్లను భాగస్వాములుగా చేసి ప్రతి ఇంటిని తనిఖీ చేయించి డెంగ్యూను వ్యాప్తి చేసే దోమ లార్వాలను నిర్మూలించి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమల నిర్మూలనకు అవసరమైన సిబ్బంది తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకోవాలని జివియంసి అధికారులకు తెలియజేసారు. వర్షాల సమయంలో నీటి నిల్వలు ఎక్కువ ఉండకూడదని, వర్షం పడిన మరునటి రోజున ముఖ్యంగా ఖాళీ స్థలాలలో పేరుకుపోయిన నీటి నిల్వలను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి పై కప్పు భాగంలో నీటి నిల్వలు లేకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రాబోయే నాలుగు నెలలు చాలా కీలకమని, క్షేత్రస్థాయి సిబ్బందితో తరుచూ సమావేశాలు, వీడియో కాన్ఫరెన్సులు నిర్వహించుకొని జిల్లాలో ఎటువంటి డెంగ్యూ, మలేరియా కేసులు నమోదు కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ వ్యాధి నిర్ధారణ చేసే పరీక్ష సామర్థ్యం పెంచాలని ప్రయివేట్ ఆసుపత్రుల నుండి సమాచారము ప్రతి రోజు తెప్పించి జివియంసి మరియు పంచాయతి అధికారులకు సకాలంలో పంపించి డెంగ్యూ, మలేరియా ప్రభావిత ప్రాంతాలలో అధికారులందరూ విస్తృతంగా క్షేత్రపర్యటన నిర్వహించాలని ఆదేశించారు.

రాబోయే నాలుగు నెలల్లో ఆగష్టు నుండి నవంబరు వరకు వారంలో ఐదు రోజులపాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు మరియు వసతి గృహములనందు దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దోమల నివారణకు స్ప్రేయింగ్ చేపట్టాలని డి.ఇ.ఓ కి సూచించారు. ప్రతి పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాల్లో, హాస్టల్స్ లో డెంగ్యూ నివారణ కిట్లను ఏర్పాటు చేయాలని, తద్వారా పిల్లలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు పూర్తి చికిత్స అందజేయుటకు సంసిద్ధంగా ఉండాలని కెజహెచ్, ఏరియా ఆసుపత్రి, అగనంపూడి సి.హెచ్.సి మరియు ఇతర ఆసుపత్రుల వైద్యాధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి జగదీశ్వరరావు, కెజహెచ్ సూపరింటెండెంట్ డా.శివానంద్ , జిల్లా మలేరియా అధికారి తులసి , జి.వి.యం.సి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. నరేష్ కుమార్ , మున్సిపల్, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

వివేక్ ఎక్స్‌ప్రెస్‌లో పొగలు.. దూకేసిన ప్రయాణికులు

బ్రహ్మపుర: దేశంలో అత్యంత సుదీర్ఘంగా ప్రయాణించే రైలుగా గుర్తింపు పొందిన వివేక్ ఎక్స్‌ప్రెస్‌లో మంగళవారం పొగలు వచ్చాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వైన్ లాగి కిందకు దూకేశారు.

దిబ్రూగఢ్ - కన్యాకుమారి వివేక్ ఎక్స్‌ప్రెస్ మంగళవారం ఒడిశాలోని బ్రహ్మపుర రైల్వే స్టేషన్ సమీపంలో ప్రయాణిస్తుండగా ఓ బోగీ కింద నుంచి దట్టమైన పొగలు వెలువడ్డాయి. దీన్ని గుర్తించిన కొందరు ప్రయాణికులు వెంటనే చైన్ లాగారు. రైలు ఆగగానే కిందకు దూకేశారు. అనంతరం రైల్వే సిబ్బందికి సమాచారమిచ్చారు.

అప్రమత్తమైన రైల్వే అధికారులు, సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని రైలును పరిశీలించారు. అయితే, రైల్లో ఎలాంటి అగ్నిప్రమాదం జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. "ఎస్10 బోగీ చక్రంలో ఏదో సంచి ఇరుక్కుపోవడంతో బ్రేక్ బైండింగ్ అయి పొగలు వెలువడ్డాయి. సంచిని తొలగించాం. ఘటన నేపథ్యంలో రైలు 15-20 నిమిషాలు ఆగింది" అని రైల్వే అధికారి ఒకరు వెల్లడించారు. రైలు బ్రహ్మపుర స్టేషన్‌కు చేరుకున్న తర్వాత మరోసారి తనిఖీలు చేస్తామని తెలిపారు. రైలుకు ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలియడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

దేశంలో అత్యంత సుదీర్ఘ దూరం ప్రయాణించే రైలుగా వివేక్ ఎక్స్‌ప్రెస్ గుర్తింపు పొందింది. అస్సాంలోని డిబ్రుఘఢ్ - తమిళనాడులోని కన్యాకుమారి మధ్య ఈ రైలు రాకపోకలు సాగిస్తుంటుంది. ఈ రెండు రైల్వే స్టేషన్ల మధ్య దూరం 4,218 కిలోమీటర్లు. సుమారు 80 గంటలు ప్రయాణించి గమ్యస్థానాన్ని చేరుకుంటుంది.

పాల్‌లో కుప్పకూలిన హెలికాప్టర్.. ఆరుగురి మృతి

నేపాల్‌లో ఓ ప్రైవేటు హెలికాప్టర్ గల్లంతైన ఘటన విషాదంగా మారింది. ఆ హెలికాప్టర్ కుప్పకూలిపోయినట్లు అధికారులు వెల్లడించారు. అందులో ఐదుగురు మెక్సికన్‌లతో సహా మొత్తం ఆరుగురు ఉన్నారని తెలిపారు. వీరంతా మృతి చెందినట్లు నమోచారం. సొలుకుంభు నుంచి కాఠ్‌మాండూకు ప్రయాణిస్తుండగా ఎవరెస్ట్ శిఖరం సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుందని అధికారులు పేర్కొన్నారు.

9ఎన్-ఏఎంకే కాల్ సైన్‌తో వ్యవహరించే ఈ హెలికాప్టర్ సొలుకుంభులోని సుర్కి అనే ప్రదేశం నుంచి గల్ఫ్‌కి ఎగిరిన 15 నిమిషాల తర్వాత కంట్రోల్ స్టేషన్‌తో సంబంధాలు తెగిపోయాయి. ఈ ఘటన మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో చోటు చేసుకొంది. దీనిని సీనియర్ పైలట్ చెట్ గురుంగ్ నడుపుతున్నారు. అతడితోపాటు ఐదుగురు విదేశీయులు కూడా ప్రయాణిస్తున్నారు. ఈ ఘటన చోటు చేసుకొన్న ప్రదేశం ఎవరెస్ట్ శిఖరానికి సమీపంలో ఉంటుంది. ఈ విషయాన్ని నేపాల్ సివిల్ ఏవియేషన్ అధికారి జ్ఞానేంద్ర భుల్ నేపాల్ పత్రికకు వెల్లడించారు. ఆ హెలికాప్టర్లో అమర్చిన జీపీఎస్ సంకేతాలు లమ్జురాసోర్ పద్ద నిలిచిపోయినట్లు ఆయన చెప్పారు.

అదే సమయంలో లిఖుపికే రూరల్ మున్సిపాలిటీ ప్రాంతంలో భారీ శబ్దం వినిపించిందని స్థానికులకు అధికారులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే అక్కడకు చేరుకున్న అధికారులు.. హెలికాప్టర్ కుప్పకూలినట్లు గుర్తించారు. సైలట్ చెట్ గురుంగ్‌తో పాటు మరో ఐదుగురు మెక్సికన్‌ల మృతదేహాలను ఘటనా ప్రాంతంలో కనుగొన్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

ఈ ఏడాది జనవరిలో రాజధాని కాఠ్‌మాండూ నుంచి కాస్కీ జిల్లాలోని పొఖారకు వెళ్తున్న యతి ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో మొత్తం 72 మంది మరణించిన విషయం తెలిసిందే.

మైక్రోసాఫ్ట్‌లో మరోసారి భారీ తొలగింపులు

వాషింగ్టన్: పెద్ద పెద్ద టెక్ సంస్థల్లో ఉద్యోగుల తొలగింపు ప్రక్రియలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ మరోసారి భారీగా ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. ఈ ఏడాది జనవరిలో 10 వేల మందికి పైగా ఉద్యోగులను తీసేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా వాటికి అదనంగా మరిన్ని కోతలకు సిద్ధమైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి వారం నుంచే ఈ తొలగింపు ప్రక్రియ ప్రారంభించింది.

తాజా తొలగింపుల్లో భాగంగా వాషింగ్టన్ కార్యాలయంలోని ఉద్యోగుల్లో 276 మందిని తగ్గించుకుంది. అందులో 66 మంది వర్చువల్‌గా పనిచేస్తున్నవారు ఉన్నారు. వీరిలో సేల్స్, కస్టమర్ సక్సెస్ రిప్రజెంటేటివ్స్ తాము ఉద్యోగాలు కోల్పోయినట్లు సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించారు. తమ క్లౌడ్ కంప్యూటింగ్ బిల్లుల్లో కోతలను తగ్గించుకునేందుకు లేఆఫ్‌లు తీసుకొచ్చినట్లు మైక్రోసాఫ్ట్ ఇటీవల వెల్లడించింది. రానున్న రోజుల్లో పెద్దఎత్తున ఉద్యోగుల తొలగింపులు ఉంటాయని ప్రకటించిన ఆ సంస్థ.. సంఖ్యను వెల్లడించటానికి నిరాకరించింది.

"సంస్థగత, క్రామిక సర్దుబాట్లు మా వ్యాపార నిర్వహణలో సాధారణం. మా సంస్థ భవిష్యత్ కోసం కస్టమర్లకు మద్దతుగా ఫ్యూచోత్మక వృద్ధి రంగాలకు ప్రాధాన్యమిస్తూ పెట్టుబడి కొనసాగిస్తాం" అని సంస్థ ప్రతినిధి తెలిపారు. ఇప్పటికే అమెజాన్, గూగుల్, ట్విటర్ (%ఎఱతీ%)తో పాటు ప్రముఖ టెక్ సంస్థలు భారీ ఎత్తున ఉద్యోగులను తగ్గించుకున్న విషయం తెలిసిందే. కొవిడ్ సమయంలో ఎదురైన పరిణామాలు, ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అస్థిరతలు, మాంద్యం భయాలతో కంపెనీలన్నీ వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టాయి.

హిమాచల్‌ప్రదేశ్ వరదల్లో చిక్కుకున్న ఉస్మానియా వైద్య విద్యార్థులు

హిమాచల్ ప్రదేశ్ వరదల్లో తెలుగు మెడికో విద్యార్థులు చిక్కుకున్నారు. ఉస్మానియా వైద్య కళాశాలలో జనరల్ మెడిసిన్ పూర్తి చేసిన వైద్య విద్యార్థులు గత నెల 28న మరో ఇద్దరితో కలిసి లద్దాఖ్, మనాలి వెళ్లినట్లు సమాచారం.

షిమ్లా: హిమాచల్ ప్రదేశ్ వరదల్లో తెలుగు వైద్య విద్యార్థులు చిక్కుకున్నారు. ఉస్మానియా వైద్య కళాశాలలో జనరల్ మెడిసిన్ పూర్తి చేసిన వైద్య విద్యార్థులు గత నెల 28న మరో ఇద్దరితో కలిసి లద్దాఖ్, మనాలి వెళ్లినట్లు సమాచారం. వారు ఈనెల 8న మనాలి నుంచి స్నేహితులతో మాట్లాడారు. ఆ తర్వాత వారు ఫోన్‌లో అందుబాటులోకి రాలేదు. వరదల్లో చిక్కుకున్న మెడికోల గురించి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆరా తీశారు. వారి జాడ తెలుసుకోవాలని.. సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

సైరన్ మోగించి సిగ్నల్ దాటి.. బజ్జీలు కొన్న అంబులెన్స్ డ్రైవర్

హైదరాబాద్: హైదరాబాద్‌లో ఓ అంబులెన్స్ డ్రైవర్ వ్యవహరించిన తీరు పలువురికి ఆగ్రహం తెప్పిస్తోంది. నారాయణగూడలో అంబులెన్స్ డ్రైవర్ అత్యవసర సైరన్ మోగించడంతో ట్రాఫిక్ పోలీసు సిగ్నల్‌ను క్లియర్ చేశారు. సిగ్నల్ దాటిన తర్వాత కాస్త ముందుకెళ్లిన అతడు వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి.. బజ్జీలు, కూల్ డ్రింక్‌లు కొనుక్కున్నాడు. దీనిని గమనించిన పోలీస్ కానిస్టేబుల్ వెంటనే వాహనం దగ్గరకు వచ్చి అందులో రోగి ఎవరూ లేరని తేల్చాడు. అంబులెన్స్‌లో రోగి ఎవరైనా ఉన్నారేమో అనుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశానని, బజ్జీల కోసం సైరన్ ఎందుకు మోగించావంటూ అంబులెన్స్ డ్రైవర్‌ను ప్రశ్నించారు. అయితే, వాహనంలో రోగి ఉన్నాడని చెప్పేందుకు డ్రైవర్ ప్రయత్నించాడు. ఈ దృశ్యాన్ని ట్రాఫిక్ కానిస్టేబుల్ వీడియో తీశారు. ఈ వీడియోను డీజీపీ అంజని కుమార్ తాజాగా ట్వీట్ చేశారు. అత్యవసర సమయాల్లో ఉపయోగించే సైరన్‌ను దుర్వినియోగం చేయొద్దంటూ అంబులెన్స్ డ్రైవర్‌కు సూచించారు. లేదంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

అమరావతి రాజధాని కేసు డిసెంబరుకు వాయిదా

ఢిల్లీ: అమరావతి రాజధాని వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు డిసెంబర్‌కు వాయిదా వేసింది. పూర్తిస్థాయి విచారణ డిసెంబర్లో చేపడతామని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం వెల్లడించింది. కేసును అత్యవసరంగా విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ తరపున మాజీ అటార్నీ జనరల్ వేణుగోపాల్ ధర్మాసనాన్ని కోరారు. అయితే, సవంబర్ వరకు రాజ్యాంగ ధర్మాసనాల కేసులు ఉన్నాయని, డిసెంబర్‌లోపు అత్యవసరంగా కేసు విచారణ సాధ్యం కాదని సుప్రీం స్పష్టం చేసింది.

మరోవైపు సుప్రీం కోర్టు రిజిస్ట్రరీ తెలిపిన వివరాల ప్రకారం ఈ కేసులో ప్రతివాదులందరికీ నోటీసులు వెళ్లలేదని, ఈ నేపథ్యంలో కేసును విచారించడం సబబు కాదని సుప్రీం కోర్టు తెలిపింది. అయితే, ఇద్దరు ప్రతివాదులు మరణించినట్లుగా తమ పద్ద నివేదిక ఉందని, వారు మినహా మిగతా వాళ్లందరికీ నోటీసులు ఇచ్చామని ఏపీ తరపు న్యాయవాది అత్యున్నత ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా వారిద్దర్ని ప్రతివాదుల జాబితా నుంచి తొలగించాలని సుప్రీం కోర్టుకు దరఖాస్తు పెట్టుకున్నట్లు కోర్టుకు తెలిపారు. దీనికి సమ్మతించిన ధర్మాసనం వాటి వివరాలను ప్రత్యేకంగా ధర్మాసనం దృష్టికి తీసుకురావాలని ఆదేశించింది.

ఫాక్స్‌కాన్ చిప్ తయారీకి విడిగా దరఖాస్తు

ఢిల్లీ: వేదాంతతో కలిసి ఏర్పాటు చేసిన సెమి కండక్టర్ సంయుక్త సంస్థ (జేవీ) నుంచి బయటకొస్తున్నట్లు ప్రకటించిన ప్రముఖ సంస్థ ఫాక్స్‌కాన్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో సెమి కండక్టర్ తయారీ యూనిటును ఏర్పాటు చేసేందుకు విడిగా దరఖాస్తు చేయాలని భావిస్తోంది. ఇందుకోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కంపెనీ మంగళవారం వెల్లడించింది.

"సెమి కండక్టర్ల డిస్‌ప్లే ఫ్యాబ్ ఎకోసిస్టమ్ ఏర్పాటుకు సంబంధించి ప్రత్యేక దరఖాస్తును సమర్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇందుకు సరైన భాగస్వాములు కోసం పరిశీలిస్తున్నాం" అని ఫాక్స్‌కాన్ ఓ ప్రకటనలో వెల్లడించింది. వేదాంతతో కలిసి ఏర్పాటు చేస్తున్న జాయింట్ వెంచర్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించిన మరుసటి రోజే.. ఫాక్స్‌కాన్ ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

తైవాన్‌కు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీదారు అయిన ఫాక్స్‌కాన్, వేదాంత గతేడాది ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. ఈ రెండు సంస్థలు సంయుక్తంగా గుజరాత్‌లో రూ.1.5లక్షల కోట్ల పెట్టుబడితో సెమి కండక్టర్, డిస్‌ప్లే తయారీ కర్మాగారాన్ని నెలకొల్పేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వంలో ఒప్పందం చేసుకున్నాయి. అయితే మరింత విస్తృతమైన అభివృద్ధి అవకాశాలను అన్వేషించడానికి ఈ సంయుక్త సంస్థ నుంచి ప్రస్తుతం బయటకు వచ్చినట్లు ఫాక్స్‌కాన్ వెల్లడించింది. 'ఫాక్స్‌కాన్‌కు జేవీకి ఎలాంటి సంబంధం లేదు. భవిష్యత్‌లో వాటాదార్లకు గందరగోళ పరిస్థితులు లేకుండా ఉండేందుకు సంస్థ నుంచి ఫాక్స్‌కాన్ పేరును తొలగించేందుకు చూస్తున్నాం'ని హోన్ హాయ్ టెక్నాలజీ గ్రూప్ (ఫాక్స్‌కాన్) వెల్లడించింది.

రోజూ ఉదయాన్నే పచ్చి మొలకలు తింటున్నారా?

అమెరికన్ హెల్త్ ఏజెన్సీ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, పచ్చి మొలకలను తినడం ద్వారా, మీరు తెలిసి లేదా తెలియక అనేక వ్యాధులను ఆహ్వానిస్తున్నారు.

మొలకలను పోషకాహారానికి పవర్ హౌస్ అంటారు. హెల్తీ డైట్‌ని అనుసరించడానికి చాలా మంది అల్పాహారంలో మొలకలను తినడానికి ఇష్టపడటానికి ఇదే కారణం. మొలకలు తినడం వల్ల అనేక వ్యాధులతో పోరాడవచ్చని నమ్ముతారు. మొలకలలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది, దీని కారణంగా ఒక వ్యక్తికి ఉదయాన్నే తినడం ద్వారా ఆకలి అనిపించదు. దీనితో పాటు, ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి కూడా పనిచేస్తుంది, ఈ ఎపిసోడ్‌లో, చాలా మంది భాగీ కడుపుతో మొలకలు తినడానికి ఇష్టపడతారు, అయితే మీకు తెలుసా, ఎల్లప్పుడూ ఆరోగ్యకరమైన ఆహారంలో లెక్కించబడే ఈ అల్పాహారం మీ ఆరోగ్యాన్ని అనేక విధాలుగా హాని చేస్తుంది. అవును, అమెరికన్ హెల్త్ ఏజెన్సీ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, పచ్చి మొలకలను తినడం ద్వారా, మీరు తెలిసి లేదా తెలియక అనేక వ్యాధులను ఆహ్వానిస్తున్నారు.

ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ నివేదిక ప్రకారం, మొలకలు విత్తనాల నుండి పెరుగుతాయి. విటమిన్లు, ప్రొటీన్లు, ఫోలేట్, మెగ్నీషియం, ఫాస్పరస్, మాంగనీస్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలు వీటిలో పుష్కలంగా లభిస్తాయి. అయితే, మొలకెత్తే ప్రక్రియలో చాలా సార్లు, మరియు సాల్మోనెల్లా వంటి హానికరమైన బ్యాక్టీరియా మొలకలలో పెరగడం ప్రారంభమవుతుంది, ఇది అనేక విధాలుగా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం, ఏదైనా హానికరమైన బ్యాక్టీరియా మధ్యలో లేదా వెలుపల ఉంటే, అప్పుడు మొలకెత్తడాన్ని నిరంతరం, వాటి సంఖ్య విపరీతంగా పెరుగుతుంది. అంతే కాదు, మీరు ఇంట్లో మొలకలు పెంచుకున్నా, ఈ ప్రమాదాన్ని తగ్గించలేరు. అటువంటి పరిస్థితిలో, వాటి వినియోగం అనేక వ్యాధులతో మిమ్మల్ని చుట్టుముట్టేలా పనిచేస్తుంది.

నష్టాలు ఏమిటి? నివేదిక ప్రకారం, చాలా మందికి మొలకలు తిన్న 12 నుండి 72 గంటల తర్వాత ఫుడ్ పాయిజనింగ్ వంటి లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, వండిన మొలకలతో పోలిస్తే పచ్చి మొలకలు జీర్ణం కావడం కష్టం. మీ శరీరం వాటి ముడి రూపంలో విత్తనాలు మరియు చిక్కుళ్ళు నుండి అన్ని పోషకాలను గ్రహించదు. మొలకలను కొద్దిగా ఉడికించడం ద్వారా, పోషకాలు శరీరంలో నులభంగా శోషించబడతాయి. అతిసారం, విపరీతమైన కడుపునొప్పి, వాంతులు వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అదే సమయంలో, ఈ సమస్య పిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీ స్త్రీలలో తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తుంది. పచ్చి మొలకలను ఎక్కువగా తినడం వల్ల అందులో ఉండే లిస్టెరియా అనే బ్యాక్టీరియా వల్ల కిడ్నీలపై చెడు ప్రభావం పడుతుంది. ఇది కిడ్నీ సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. మీ రోగనిరోధక వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటే మరియు ముడి మొలకలను తీసుకోవడం వల్ల మీకు ఎప్పుడూ సమస్యలు ఉండకపోతే, మీరు దానిని కొనసాగించాలి. మీరు తరచుగా మీ కడుపు గురించి ఆందోళన చెందుతుంటే, కొద్దిగా ఉడికిన తర్వాత తినడే మంచిది.

మొలకలు తినడానికి సరైన మార్గం ఏమిటి? పైన చెప్పినట్లుగా, మొలకలలో ఆరోగ్యానికి చాలా మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అయితే పిటిని పచ్చిగా తినడం వల్ల చాలా నష్టాలు ఉన్నాయి. ఈ సందర్భంలో, మీరు వాటిని కాల్చి తినవచ్చు. దీని కోసం, ఒక బాణలిలో కొంచెం నూనె తీసుకుని, చిన్న మంటపై మొలకలను వేయించాలి. ఇలా చేయడం వల్ల ఇందులో ఉండే బ్యాక్టీరియాను చాలా వరకు తగ్గించుకోవచ్చు. ఇది కాకుండా, మీకు కావాలంటే, మీరు వాటిని మరింత ఆరోగ్యంగా చేయడానికి 10 నుండి 15 నిమిషాలు ఉప్పు నీటిలో ఉడకబెట్టవచ్చు, ఇది బ్యాక్టీరియా ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది మరియు మొలకలలో ఉండే పోషకాలు మీకు సరిగ్గా చేరుతాయి.

ఊబకాయంతో 18 రకాల క్యాన్సర్లు

అధిక బరువు, ఊబకాయం వల్ల వచ్చే రోగాలు అన్నీ ఇన్నీ కావు. కొవ్వు పేరుకుపోయి గుండె సంబంధిత వ్యాధులతో పాటు రక్త ప్రసరణ సమస్యలతో బీపీ, డయాబెటిస్, జీర్ణ సంబంధిత వ్యాధులు, మోకాళ్ల నొప్పులు, బ్యాక్ పెయిన్ ఇలా చాలా రకాల ఆరోగ్య సమస్యలు వేధిస్తాయి. అయితే ప్రపంచ ఆరోగ్య సమస్త - జరిపిన అధ్యయనంలో క్యాన్సర్ ప్రమాదాల ముప్పు కూడా పొంచి ఉందని తేలింది. ఒకటి రెండూ కాదు ఏకంగా 18 రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యయనంలో వెల్లడైంది.

క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని ఊబకాయం 4-8 శాతం పెంచుతున్నట్లు తేలింది. అలాగే మెనోపాజ్ తర్వాత వచ్చే రొమ్ము క్యాన్సర్, కొలొరెక్టల్, ఎండోమెట్రియల్, మూత్రపిండాలు, అన్నవాహిక, ప్యాంక్రియాటిక్, కాలేయం, పిత్తాశయ క్యాన్సర్లకు ఊబకాయమే ప్రధాన కారణమని అధ్యయనాలు చెబుతున్నాయి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన కొత్త అధ్యయనం ప్రకారం 18 నెలల నుంచి 4 సంవత్సరాల వయస్సు ఉన్న ఊబకాయుల్లో 18 రకాల క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉన్నట్లు తేలింది. నేచర్ కమ్యూనికేషన్స్ జర్నల్ లో ప్రచురించిన అధ్యయన వలితాల ప్రకారం స్పెయిన్ లోని కాటలోనియాలోని 2.6 మిలియన్లకి పైగా ప్రజల ఆరోగ్య రికార్డులను అధ్యయనకర్తలు పరిశీలించారు. 2009 లో 40 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారు క్యాన్సర్ నుంచి విముక్తి పొందినట్లు తేలింది. 9 ఏళ్ల తర్వాత అంటే 2018 లో 2.25 లక్షల మందికి పైగా క్యాన్సర్ తో బాధపడుతున్నట్లు డబ్ల్యూహెచ్ఓ నివేదిక వెల్లడించింది.

ఈ అధ్యయనంలో పాల్గొన్న వారి బాడీ మాస్ ఇండెక్స్ పరిస్థితి ఏ విధంగా ప్రభావితం చేస్తుందో తెలుసుకున్నారు. 25 లేదా అంతకంటే ఎక్కువ బీఎంఐ ఉన్న వారిలో 18 రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉన్నట్లు తేలింది. లుకేమియా, నాన్ హాడ్కిన్ లింఫోమా, తల, మెడ, మూత్రాశయ క్యాన్సర్ల వంటివి బరువుతో ముడిపడి ఉన్నట్లు వెల్లడైంది. అధిక బరువు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని పరిశోధకులు వెల్లడించారు. ఇక బాల్యంలోనే వచ్చే ఊబకాయం వల్ల కాగ్నిటివ్ పనితీరు క్షీణిస్తున్నట్లు గుర్తించారు.

ఊబకాయంతో ముడిపడి ఉన్న క్యాన్సర్లు: కాలేయం, కిడ్నీ, పిత్తాశయం, మొదడు, థైరాయిడ్, రొమ్ము క్యాన్సర్, పాట్, ప్యాంక్రియాటిస్, పేగు, మైలోమా, గర్భాశయం, అండాశయం, లుకేమియా, నాన్ హాడ్కిన్, లింఫోమా, తల, మెడ, మూత్రాశయ.

ఊబకాయానికి, క్యాన్సర్‌కు సంబంధం ఏంటి? విసెరల్ కొవ్వు శరీరంలోని ముఖ్యమైన అవయవాలను చుట్టుముట్టి ఇన్సులిన్, ఈస్ట్రోజెన్ వంటి హార్మోన్లలో వినాశనం కలిగిస్తున్నట్లు ఎండీ ఆండర్సన్ క్యాన్సర్ సెంటర్ అధ్యయనంలో వెల్లడైంది. విసెరల్ కొవ్వు కణాలు శరీరాన్ని దెబ్బతీస్తాయి. కణాల విభజన జరిగి కణితులు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంది. ఈస్ట్రోజెన్ స్థాయిలు పెరగడం వల్ల కణాల అధిక ఉత్పత్తికి దారి తీస్తుంది. ఫలితంగా కణితి పెరుగుతుంది. మహిళల్లో ఈస్ట్రోజెన్ అధిక స్థాయిలలు రొమ్ము, ఎండోమెట్రియల్, అండాశయ క్యాన్సర్ల ప్రమాదంతో ముడి పడి ఉంటుంది.

ఊబకాయాన్ని ఎదుర్కొనే మార్గాలు:

ఒత్తిడి: మనసుపై, శరీరంపై ఒత్తిడి తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. ఒత్తిడి వల్ల అధిక కేలరీల ఆహారం తినాలనే కోరికను కలిగిస్తుంది. ఇది ఊబకాయానికి దారితీస్తుంది.

వ్యాయామం: సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం వారానికి 150 నిమిషాల పాటు ఏరోబిక్ వ్యాయామం చేయాలి. అలాగే 75 నిమిషాల పాటు చిన్న చిన్న వ్యాయామాలు చేయాలి.

ఆరోగ్యకరమైన ఆహారం: రోజూ తినే ఆహారం సమతుల్యంగా ఉండేలా చూసుకోవాలి. ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్, కొవ్వులు ఉండే ఆహారం తీసుకోవాలి. రోజూ వారి కార్యకలాపాలకు అవసరమయ్యే పోషకాలు ఉండేలా ఆహారం తీసుకోవాలి.

షుగర్ పేషెంట్ల కాళ్లకు గాయాలు, ఎంత ప్రమాదమో తెలుసా?

డయాబెటిస్ తో ఇబ్బంది పడే వారిలో చాలా మందిని కాళ్లకు గాయాలు ఇబ్బంది పెడుతుంటాయి. షుగర్ వ్యాధిగ్రస్తుల్లో కాలి గాయాలు చాలా సమస్యలను తెచ్చిపెడతాయి. ఈ గాయాలను డయాబెటిస్ ఫుట్ అల్సర్లుగా పిలుస్తుంటారు. షుగర్ రోగుల్లో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. ఏదైనా గాయాలు అయినప్పుడు అవి నయం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది.

నడిచినప్పుడు కాళ్లకు గాయాలు కావడం చాలా సాధారణం. ముళ్లపై అడుగుపెట్టడం, గాజు ముక్కలు గుచ్చుకోవడం, నడుస్తున్నప్పుడు కుర్చీలు, టేబుళ్ల తగలడం వల్ల గాయాలు అవుతుంటాయి. షుగర్ వ్యాధి గ్రస్తుల్లో ఇలా అయినా గాయాలు చాలా ప్రమాదకరం. ఇలాంటి గాయాలను అలసత్వంగా గమనిస్తే పెద్ద ప్రమాదంగా మారతాయి. రోగనిరోధక శక్తి బలహీనంగా ఉండటం వల్ల గాయాలు నయం కాకపోగా.. మరింత పెరుగుతాయి. తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు దారితీస్తాయి. రక్త సరఫరా తగ్గడం వల్ల ఇన్ఫెక్షన్లు వేగంగా వ్యాపిస్తాయి. గాయాలు త్వరగా ఇన్ఫెక్షన్లుగా మారి శరీరాన్ని కబలిస్తాయి.

డయాబెటిస్ ఫుట్ అల్సర్ లక్షణాలు: డయాబెటిక్ కాలి పుండు చుట్టూ ఎర్రగా ఉంటుంది. తీవ్రమైన సందర్భాల్లో ఈ పుండు చాలా లోతుగా అవుతుంది. ఎముక, నరాల వరకు కూడా వ్యాపించవచ్చు. ఈ పుండు కారణంగా కాలి వాపు వస్తుంది. పుండు కలిగించే మంట కారణంగా, వాపు, వేడి, నొప్పి కలుగుతుంది. మరింత తీవ్రమైతే చీము కారుతుంది. దుర్వాసన వస్తుంది.

డయాబెటిస్ ఫుట్ అల్సర్ కారణాలు: ఇన్సులిన్ ఉపయోగించే షుగర్ వ్యాధిగ్రస్తుల్లో పాదాల పుండ్లు వస్తుంటాయి. అధిక బరువు, పొగాకు తాగడం, మద్యపానం సేవించడం వంటివి కూడా డయాబెటిక్ కాలి పుండుకు కారణాలు. కొంతమందిలో పుండు వచ్చిన చోట స్పర్శ కోల్పోతారు. దీని వల్ల గాయం అయిన విషయాన్ని గమనించకపోవడం, అది పెద్దది అవుతున్నా పట్టించుకోకపోవడం జరుగుతుంది. దీని వల్ల గాయం మరింత పెద్దదవుతుంది. దీనికి చికిత్స చేయకపోతే ఇన్ఫెక్షన్ వస్తుంది. అది ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తుంది. గాయం తీవ్రం అయితే కాలు తీసేయాల్సి రావొచ్చు.

ఫుట్ అల్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు: షుగర్ వ్యాధిగ్రస్తులు పాదాలను చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. గాయాలు కాకుండా జాగ్రత్త పడాలి. ఇంట్లో కూడా చెప్పులు వేసుకుని నడవాలి. కాలికి పూర్తి రక్షణ కల్పించేలా బూట్లు ధరించడం అలవాటు చేసుకోవాలి. ముళ్లు, గాజు పెంకులు, చిన్న చిన్న రాళ్లు గుచ్చుకోకుండా చూసుకోవాలి. అలాగే రోజు పాదాలను గోరువెచ్చని నీరు, సబ్బుతో కడుక్కోవాలి. అలాగే కాళ్లను ఎప్పుడూ పొడిగా ఉండేలా చూసుకోవాలి. తడి చర్మం శిలీంధ్రాలు, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకు కారణం అవుతాయి.

మడమలు, కాలి వేగుల్లు లేకుండా జాగ్రత్తపడాలి. వాసెలిన్, మాయిశ్చరైజర్ రోజూ రాసుకోవాలి. మృదువైన, పూర్తి రక్షణ కల్పించే పాదరక్షలు ధరించాలి. గోర్లు కట్ చేసుకునేటప్పుడు చర్మానికి గాయం కాకుండా చూసుకోవాలి. కాళ్లకు ఏదైనా చిన్న గాయం అయినా వెంటనే వైద్యులను సంప్రదించాలి. చిన్న పాటి నిర్లక్ష్యం కూడా తీవ్రం కావొచ్చు.

వర్షాకాలంలో ఆరోగ్య సమస్యలు, నివారణ!

వర్షాకాలం ప్రారంభం కాగానే ఎక్కడ చూసినా దగ్గు, జలుబు, జ్వరం మొదలవుతాయి. చిన్న పిల్లల నుంచి ఇంటివారి వరకు వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్య. వర్షంలో తడిసినా ఆతుక్కుపోయేంత చలి. కుటుంబంలో అందరికీ సమాన వాటా ఉంటుందన్న హామీ కూడా. వానలో తడవడం వల్ల వచ్చే అనారోగ్యం ఒకవైపు అయితే.. ఈ వర్షాకాలంలో దోమల నుంచి మొదలయ్యే అనారోగ్య సమస్యలు ఎక్కువ.

1. డెంగ్యూ వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే వ్యాధి డెంగ్యూ: ఇదివరలా చాలా చోట్ల మలేరియా కంటే డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఏడిస్ ఈజిప్ట దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ జ్వరమంటే ప్రజలో ఒకరకమైన భయం. ఎందుకంటే ఇది తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాలు మరియు కీళ్ల నొప్పులతో కూడి ఉంటుంది. అంతే కాదు, కళ్ల వెనుక నొప్పి, అలసట, విశారం మరియు వాంతులు కూడా కనిపిస్తాయి. జ్వరం వచ్చిన రెండు నుంచి ఐదు రోజుల తర్వాత ముఖంపై ఎర్రటి దద్దుర్లు రావడం, ముక్కు, చిగుళ్ల నుంచి రక్తం కారడం, శరీరంలో ప్లేట్‌లెట్స్ తగ్గడం వంటివి జరుగుతాయి. అప్పుడు డెంగ్యూ ముప్పు ఎక్కువ. డెంగ్యూ జ్వరం సాధారణంగా పది రోజుల పాటు ఉంటుంది.

నివారణ: డెంగ్యూ నివారణకు దోమల బెదడను నివారించడం ఉత్తమ మార్గం. ఇందుకోసం ఇంట్లో దోమల నివారణ మందులను వాడండి, పిలైతే కిటికీలకు, తలుపులకు దోమతెరలు వేయండి. ఇంటి చుట్టూ నీరు నిలువకుండా శుభ్రంగా ఉంచండి. మీ ఇంట్లో ఎవరికైనా డెంగ్యూ సోకినట్లయితే, అది ఇతరులకు వ్యాపించకుండా జాగ్రత్త వహించండి. దోమల నివారణ క్రీములను వాడండి.

2. చికున్ గున్యా : డెంగ్యూ మాదిరిగానే చికున్‌గున్యా కూడా ఈజిప్ట దోమల ద్వారా సంక్రమించే వైరల్ వ్యాధి. ఇది చికున్‌గున్యా వైరస్ వల్ల వస్తుంది. నిలిచిన నీటిలో సంతానోత్పత్తి చేసే ఈ దోమలు రాత్రిపూట మాత్రమే కాకుండా పగలు కూడా కుడతాయి.జాగ్రత్తగా ఉండండి.. సోకిన దోమ కుట్టిన మూడు నుంచి ఏడు రోజుల తర్వాత లక్షణాలు కనిపిస్తాయి. దీని ప్రధాన లక్షణాలు జ్వరం మరియు శరీర కీళ్లలో నొప్పి. ఈ జ్వరం యొక్క ఇతర లక్షణాలు తలనొప్పి, కండరాల నొప్పి, వాపు మరియు కీళ్లలో దద్దుర్లు. జ్వరం తగ్గిన కీళ్ల నొప్పులు తగ్గడం తగ్గవు.

చికున్‌గున్యాను నివారించడానికి టీకా లేదా ఔషధం లేదు. కాబట్టి దోమలు కుట్టకుండా ఉండటమే ఈ ఇన్‌ఫెక్షన్‌కు దూరంగా ఉండేందుకు మార్గం. అయితే, చికున్‌గున్యా ఉనుమానం ఉంటే, చికిత్స మరియు విశ్రాంతి తీసుకోండి. ముందుగా వివరించిన విధంగా దోమల నివారణకు దోమల నివారణ క్రీములను పూయండి, ఇంటి కిటికీలు మరియు తలుపులపై దోమతెరలు ఉంచండి. ఇంటి చుట్టూ నీరు నిలువకుండా జాగ్రత్తపడాలి.

3. మలేరియా: దోమల ద్వారా సంక్రమించే ఇన్‌ఫెక్షన్‌లలో మలేరియా అత్యంత గందరగోళంగా ఉన్న ఆరోగ్య సమస్యలలో ఒకటి. ఆడ అనాఫిలిస్ దోమ కాటు ద్వారా సంక్రమించే ఈ సమస్య నయం అయినప్పటికీ, ఇది కొన్నిసార్లు ప్రాణాంతకం కావచ్చు. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు మలేరియా బారిన పడుతున్నారు. దోమ కుట్టిన పది నుంచి పదిహేను రోజుల తర్వాత లక్షణాలు కనిపిస్తాయి.

అధిక జ్వరం, మైకోకైలజ్, తీవ్రమైన జలుబు, చలి ఈ ఇన్ఫెక్షన్ లక్షణాలు. తలనొప్పి, దగ్గు, శ్వాస తీసుకోవడంలో సమస్య, విశారం, వాంతులు, విరేచనాలు కూడా కనిపిస్తాయి. సరైన చికిత్స తీసుకోకపోతే, ఇది రక్తహీనత మరియు కామెర్లుకి దారితీస్తుంది.

దోమల వల్ల వచ్చే వ్యాధుల నివారణకు చర్యలు: ముందుగా చేయాల్సిన పని దోమల వృద్ధిని అరికట్టడం. ఇంట పరిసరాల్లో నీరు నిలువకుండా చూసుకోవాలి. కనీసం వారానికి ఒకసారి ఇంట్లో నీటిని నిల్వ చేసే కూలర్లు, బకెట్లు వంటి వాటిని ఖాళీ చేసి శుభ్రం చేయండి.

వ్యర్థాలను పారవేయడం, పిలైనంత వరకు శుభ్రత పాటించడం, బాతరూమ్, టాయిలెటను తరచుగా శుభ్రం చేయడం. ఇంట్లో నీటి నిల్వ ట్యాంకులు, నీటి ట్యాంకులకు పురుగుమందులు వాడండి. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు అమర్చండి. ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు, ఇంట్లోకి వెళ్లేటప్పుడు పిలైనంత వరకు చేతులు, కాళ్లను కప్పి ఉంచే దుస్తులను ధరించండి. పిలైతే బెడ్‌పై దోమతెర వేయండి.

4. గాలి ద్వారా వ్యాపించే వైరల్ ఇన్ఫెక్షన్లు వైరల్ ఫీవర్: వైరల్ ఫీవర్, జలుబు, దగ్గు, గొంతునొప్పి మొదలైన ఇతర వ్యాధుల మాదిరిగానే ఫ్లూ కూడా గాలి ద్వారా చాలా త్వరగా వ్యాపించే వ్యాధులు. వర్షాకాలంలో ఈ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. వర్షాకాలం ప్రారంభం నుంచి డిసెంబర్ వరకు ఈ వైరల్ ఫీవర్, జలుబు, దగ్గు తప్పదం లేదు. కానీ వర్షాకాలంలో గాలి ద్వారా ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం తక్కువే కానీ, అందరికీ త్వరగా వ్యాపిస్తుంది. రోగనిరోధక శక్తి తగ్గిన వృద్ధులు, పిల్లలు మరియు చెర్లలలో కూడా తీవ్రమైన వైరల్ జ్వరం సంభవించవచ్చు.

గాలిలో వ్యాపించే వ్యాధులను నివారించేటప్పుడు పద్ధతి: దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు మీ నోరు మరియు ముక్కును కప్పుకోండి. కరోనా మహమ్మారి తర్వాత కూడా అందరూ మాస్కులు ధరిస్తున్నారు. ఫ్లూ నమస్య ఇంట్లో ఉంటే ఇతరులకు వ్యాపించకుండా మాస్క్ ధరించడం మంచిది లి పిల్లలను సోకిన వ్యక్తికి దూరంగా ఉంచండి. పిల్లలు బయట ఆడుకున్న తర్వాత చేతులు, కాళ్లు కడుక్కోవడం ద్వారా పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వండి. లి ప్రతి గంటకు గోరువెచ్చని నీరు త్రాగాలి. ఇంటి లోపల నరైన వెంటిలేషన్ మరియు వెలుతురు ఉండేలా చూసుకోండి. ప్రతి సంవత్సరం ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోండి.

5. నీటి ద్వారా వచ్చే వ్యాధులు : కలుషిత నీరు తాగడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు కూడా ఉన్నాయి. అది కూడా వర్షాకాలంలో ఎక్కువ.కనీసం 2 కోట్ల మంది ప్రజలు కలుషితమైన నీటి వనరులను ఉపయోగిస్తున్నారు, ప్రతి సంవత్సరం 4.8 లక్షల మంది అతిసార సంబంధిత మరణాలకు దారి తీస్తున్నారు. ముఖ్యంగా పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది.

6. టైఫాయిడ్ : టైఫాయిడ్ జ్వరం అనేది కలుషిత నీరు మరియు పేడిపోయిన ఆహారం తీసుకోవడం వల్ల వచ్చే జ్వరం. సాల్మొనెల్లా టైఫి వల్ల వచ్చే ఈ జ్వరం ప్రాణాంతకం కావచ్చు. అధిక జ్వరం, అలసట, తలనొప్పి, విశారం, కడుపునొప్పి, మలబద్ధకం, పరేచనాలు ఈ ప్లూ లక్షణాలు. విడాల్ పరీక్ష ద్వారా టైఫాయిడ్ జ్వరాన్ని నిర్ధారించవచ్చు. ఈ సమస్య ఏర్పడితే, తాజాగా తయారుచేసిన ఆహారం మరియు వండిన ఆహారాన్ని మాత్రమే తినండి. మరిగించి, ఎంపిక చేసిన నీరు లేదా ఫిల్టర్ చేసిన నీటిని ఎక్కువగా తాగడం మంచిది.

7. కలరా : కలుషితమైన నీరు లేదా ఆహారంలో విబ్రియో కలరా అనే బ్యాక్టీరియా ఉంటుంది. ఈ కలుషిత ఆహారపు నీటిని తీసుకోవడం కలరాకు దారి తీస్తుంది. ఇది ఒక రకమైన అతిసార. ఈ బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించిన ఐదు గంటలు లేదా ఐదు రోజులలోపు లక్షణాలు కనిపిస్తాయి. ఇది పిల్లలతో పాటు పెద్దలలో కూడా కనిపిస్తుంది. సరైన చికిత్స చేయకపోతే మరణానికి కూడా దారి తీస్తుంది.

8. లెప్టోస్పిరోసిస్: లెప్టోస్పిరోసిస్ మనుషుల్లోనే కాకుండా జంతువులలో కూడా వస్తుంది. ఇది లెప్టోస్పైరా జాతికి చెందిన బ్యాక్టీరియా వల్ల వస్తుంది. బ్యాక్టీరియా వ్యాధి సోకిన జంతువుల మూత్రం ద్వారా వ్యాపిస్తుంది, ఇది నీటిలో లేదా మట్టిలోకి ప్రవేశించి చాలా నుండి నెలల వరకు అక్కడ జీవించగలదు. ఈ కలుషితమైన నీరు మనుషులలో కలిసినప్పుడు, ఇన్ఫెక్షన్ మనుషులకు వ్యాపిస్తుంది. సాధారణంగా వర్షాకాలంలో ముంకి నీరు లేదా మురుగునీటితో సంపర్కం ఏర్పడుతుంది. ఈ ఇన్ఫెక్షన్ యొక్క లక్షణాలు అధిక జ్వరం, తలనొప్పి, చలి మొదలైనవి.

ఇంకా, కలుషితమైన నీటి వల్ల సాధారణంగా వచ్చే ఇతర వ్యాధులలో కామెర్లు, హెపటైటిస్ ఏ%బీ మరియు గ్యాస్ట్రోఎంటెరిటిస్ వంటి గ్యాస్ట్రో-ఇంటెస్టినల్ ఇన్‌ఫెక్షన్లు ఉన్నాయి.

ఆహారం మరియు నీటి ద్వారా సంక్రమించే వ్యాధులను ఎలా నివారించాలి : పరిశుభ్రమైన మరియు సురక్షితమైన మంచినీటిని వాడండి. ఆహారాన్ని తయారుచేసేటప్పుడు మరియు నిల్వ చేసేటప్పుడు తగిన పరిశుభ్రత గురించి జాగ్రత్తగా ఉండండి. తరచుగా చేతులు కడుక్కోవాలి.

ఏయే పండ్లు తొక్కతో సహా తినాలి

పండ్లు ఆరోగ్యానికి మంచివని అందరికీ తెలుసు. అయితే చాలామంది అన్నిరకాల పండ్లను ఒకేలా తింటుంటారు. అంటే ప్రతి పండును తొక్క ఒలిచి తినేస్తుంటారు. ఇది సరైన విధానం కాదు. ఏ పండ్లు ఒలిచి తినాలి, ఏవి తొక్క ఒలవకుండా తినాలో తెలుసుకుందాం..

మెరుగైన ఆరోగ్యం కోసం పండ్లను డైట్‌లో భాగంగా చేసుకోవాలి. అదే సమయంలో పండ్లు తినే విధానం కూడా తెలుసుకోవాలి. కొన్ని పండ్లను తొక్కతో సహా తినాల్సి ఉంటుంది. కొన్నింటిని తొక్క ఒలిచి తినాలి. లేకపోతే వాటిలో ఉండే పోషకాలను మనం కోల్పోతాం. ఎందుకంటే చాలా రకాల పండ్ల తొక్కల్లో కూడా న్యూట్రియంట్లు ఉంటాయి. ప్రస్తుతం మార్కెట్‌లో లభించే దాదాపు అన్నిరకాల పండ్లకు కెమికల్స్ కలుస్తున్నందున ప్రతి ఒక్కరూ తొక్క ఒలిచి తింటుంటారు. కానీ తొక్క ఒలిచి తినడం వల్ల ఆరోగ్యరీత్యా హాని చేకూరుతుంది.

కివి ఫ్రూట్స్ విషయంలో అందరూ ఒకే తప్పు చేస్తుంటారు. కివీ పండ్లను తొక్క ఒలిచి తినాల్సి ఉంటుంది. ఎందుకంటే కివి పండ్లలో ఫైబర్, ఫోలేట్, విటమిన్ ఇ వంటి పోషకాలు చాలా ఉంటాయి.

పియర్ ఫ్రూట్స్ కూడా చాలా మంది తొక్క ఒలిచేస్తుంటారు. పియర్ పండ్ల తొక్కల్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు కావల్సినన్ని ఉంటాయి. పియర్ ఫ్రూట్ తొక్కల్లో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇది శరీర ఆరోగ్యానికి చాలా మంచిది. ఇక మూడవది చీకూ ఫ్రూట్స్.ఇవి తొక్క ఒలవకుంటా తినాలి. ఇందులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి.

ఇక జాంకాయలు ఎవ్వుడూ తొక్కతో సహా తినాల్సి ఉంటుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్, మినరల్స్ ఉంటాయి. అదే విధంగా యాపిల్ కూడా తొక్కతో సహా తింటే యాపిల్ ఆరోగ్య ప్రయోజనాలు శరీరానికి అందుతాయి. యాపిల్ తొక్కల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ చాలా ఎక్కువ మోతాదులో ఉంటాయి. అందుకే యాపిల్ ఎప్పుడు తిన్నా తొక్కతో సహా తినాలి.

విద్యార్థులకు విజ్ఞానం

▶ క్రికెట్ ప్రపంచ కప్-2023 కోసం 'జతేంగే హమ్' ప్రచారాన్ని ఇటీవల ఎవరు ప్రారంభించారు ? - అదానీ గ్రూప్

▶ ఇటీవల తమిళనాడు రాష్ట్ర గ్రామీణ జవనోపాధి మిషన్‌తో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది ఎవరు ? - ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

▶ మొదటి అంతర్జాతీయ స్ట్రీట్ ఫిల్మ్ ఫెస్టివల్ ఇటీవల ఎక్కడ నిర్వహించబడింది ? - కోల్‌కతా

▶ గ్రామిక మహిళలకు రాత్రి భద్రత కల్పించేందుకు ఇటీవల 'పెంగల్ పాతుకాప్పు తిట్టం' కార్యక్రమం ఎక్కడ ప్రారంభించబడింది ? - తమిళనాడు

▶ ఇటీవల 'ఏటాస్థా కల్చరల్ ఫెస్టివల్' ఎక్కడ నిర్వహించబడింది ? - జమ్మూ కాశ్మీర్

▶ ఇటీవల, ప్రధాని మోదీకి ఏ దేశ అత్యున్నత రాష్ట్ర గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది నైల్' లభించింది ? - ఈజిప్ట్

▶ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఇటీవల మొదటి ఒలింపిక్ ఇ-స్పోర్ట్స్ వారాన్ని ఎక్కడ నిర్వహించింది ? - సింగపూర్

▶ టైమ్స్ హయ్యర్ ఎడుకేషన్ యొక్క 'ది ఆసియా ర్యాంకింగ్ 2023'లో టాప్-50లో చోటుబడిన ఏకైక భారతీయ సంస్థ ఏది ? - ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్

▶ ఇటీవల 'రామన్-I' ఇంజన్‌ను ఎవరు విజయవంతంగా పరీక్షించారు ? - స్కైరూట్ ఏరోస్పేస్

▶ హిందీ భాషలో బాల సాహిత్య పురస్కారాన్ని ఎవరికి ప్రదానం చేస్తున్నట్లు సాహిత్య అకాడమీ ప్రకటించింది ? - సూర్యనాథ్ సింగ్

▶ దేశంలో అతిపెద్ద ప్రైవేట్ రైలు కోచ్ ఫ్యాక్టరీ ఇటీవల ఎక్కడ ప్రారంభించబడింది ? - తెలంగాణ

▶ ప్రపంచంలో అత్యంత వేగవంతమైన బైక్ రేస్ '%పికిళిగ్% 2023' భారతదేశంలో ఎక్కడ నిర్వహించబడుతుంది ? - ఉత్తర ప్రదేశ్

▶ ఇటీవల క్లౌడ్ సీడింగ్ కోసం టెస్ట్ ఫ్లైట్ ఎవరు విజయవంతంగా నిర్వహించారు ? - IIT కాన్పూర్

▶ కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల 'బలిదాన్ స్తంభం' ఎక్కడ ప్రారంభించారు ? - జమ్మూ కాశ్మీర్

▶ ఇటీవల చర్చలో ఉన్న 'అబ్దా పథకం' ఏ రాష్ట్రానికి సంబంధించినది ? - ఒడిషా

▶ ఇటీవల విడుదల చేసిన ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ 'గ్లోబల్ లైవబిలిటీ ఇండెక్స్'లో అగ్ర నగరం ఏది ? - వియన్నా

▶ ఇటీవల చైనా 'చష్మావి' అణు విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి ఏ దేశంతో జతకట్టింది ? - పాకిస్తాన్

▶ ఇటీవల యునైటెడ్ స్టేట్స్ నేతృత్వంలోని 'ఆర్టెమిస్ మిషన్ అగ్రిమెంట్'లో 27వ సభ్యుడు ఎవరు ? - భారతదేశం

▶ ఒలింపిక్ డే-2023ని ఇటీవల ఎప్పుడు జరుపుకున్నారు ? - 23 జూన్

▶ ఇటీవల బ్రిక్స్ CCI ఉమెన్ వర్కింగ్ చైర్‌పర్సన్‌గా ఎవరు నియమితులయ్యారు ? - రూబీ సిన్హా.

సాదాసీదాగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండల పరిషత్ సర్వసభ్య సమావేశము పరిషత్ అధ్యక్షులు పైలరాజు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి పోద వరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఇప్పటివరకు పెండింగ్ ఉన్న అన్ని రోడ్లను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయిస్తున్నాను త్వరలోనే పనులు కొన్నిచోట్ల ప్రారంభం అయ్యాయని ఇప్పటికే కొన్ని రోడ్లు పూర్తవుతున్నాయని అన్నారు.

భీమునిపట్నం నర్సీపట్నం రోడ్డు కాంట్రాక్టర్ అలసత్వం వల్లే అలా తయారైందని అతనికి ఎన్ని మార్లు హెచ్చరించినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదని దీనిపై ముఖ్యమంత్రి ఫిర్యాదు చేశానని అన్నారు.

తట్టబంద సర్పంచ్ గోకివాడ చిన్న రమణ మాట్లాడుతూ విద్యుత్ సమస్య పరిష్కరిస్తారా లేదా అలా చేయని పక్షంలో మేము ఎందుకు ఈ మండల పరిషత్ సమావేశానికి రావడం అని ప్రశ్నించారు, కొత్తకోట ఎంపీటీసీ పూడి దేవా మాట్లాడుతూ ఇంటింటికి కొళాయిలు ఏర్పాట్లు లో భాగంగా రోడ్లన్నీ తవ్వేసి వదిలేసారని నీళ్లు లేవు రోడ్డు లేనిని అసహనం వ్యక్తం చేశారు.

మరి వరుస తదిరర పంచాయతీల ప్రపంచ పలు సమస్యలను సభ్యస్థుగా తీసుకొచ్చారు వాటిని త్వరలో పరిష్కరిస్తామని సభాధ్యక్షులు పైలరాజు హామీ ఇచ్చారు, మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సదాసీదాగా మొక్కుబడిగా జరిగిందని ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు.

కేకే లైన్‌లో జారిపడ్డ బండ రాళ్లు

అరకులోయ, (విశాఖ సమాచారమ్): కొత్తవలస టు కిరండల్ వెళ్లే రైలు మార్గంలో భారీ వర్షాలు కురవడంతో కరకవలస బొర్రా మధ్యలో గల రైల్వే ట్రాక్ పై భారీ బండరాళ్లు పడడంతో రైల్వే ట్రాకులు చిందరవందరంగా పడడంతో గూడ్స్ ఎక్స్ప్రెస్ పాసింజర్ ట్రైన్లు ఆగిపోయేవి వెంటనే స్పందించిన రైల్వే అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని ట్రాక్ పునరుద్ధరణ చేపడుతున్నారు ఈ పునరుద్ధుల వళ్ళు కొంత సమయం పడుతుందని అధికారులు వెల్లడించారు దీంతో అటుగా వెళ్లే ట్రైన్లను ఆపివేశారు.

నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2000 వేల కిలోమీటర్లు పూర్తి ఐన సందర్భంగాపోలమాంబ అమ్మవారికి మొక్కుబడి తీర్చిన కార్య కర్తలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బుధవారం పెదవాల్తేరు విశాఖ ఐ హాస్పిటల్ నుండి శ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారి గుడి వరకు తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు గారు ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2000 వేల కిలోమీటర్లు పూర్తి అనసందర్భంగా తూర్పునియోజకవర్గం మహిళలు మరియు నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో పోలమాంబ అమ్మవారికి మొక్కుబడిగా సారె మరియు కొబ్బరికాయల తో పాదయాత్రగా వెళ్లి అమ్మవారికి మొక్కుబడి తీర్చడం జరిగినది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు గారు మాట్లాడుతూ నేటికి యువగళం పాదయాత్ర 152 రోజుల నుండి 2000 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకొని తన పాదయాత్ర ద్వారా ప్రజల కష్టనష్టాలు తెలుసుకొని వారికి భరోసా కల్పిస్తూ వైఎస్సార్‌సిపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలు తెలియజేస్తూ మరళ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తేనే ఇటు సంక్షేమానికి,రాష్ట్ర అభివృద్ధి మరియు కొబ్బరికాయల తో జరుగుతుందని మిగతా 2000 వేల కిలోమీటర్లు యువగళం పాదయాత్ర విజయవంతం గా జరగాలని 14 గ్రామాల ఇలవేల్పు ఐన శ్రీ కరకచెట్టు పాలమాంబ అమ్మవారికి మొక్కులు చెల్లించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైసింగ్ కార్యదర్శి పోడే వెంకట పట్టాభిరామ్, జోన్ -1 మీడియా కో ఆర్డినేటర్ పైరెడ్డి పోతన రెడ్డి,బొట్టా వెంకటరమణ , వార్డ కార్పొరేటర్స్ గోలగాని మంగవేణి, నొల్లి నూకరత్నం, విశాఖ పార్లమెంట్ ఎస్సిస సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, విశాఖ పార్లమెంట్ ఆర్గనైసింగ్ కార్యదర్శి ఒమ్మి పోలారావు, తూర్పునియోజకవర్గం ఐటీడీపి అధ్యక్షులు బాదర బాలరాజు, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు పల్లా ఉమారాణి, వార్డు అధ్యక్షులు కాళ్ళ శంకర్, వెళ్ళంటి నత్తిబాబు,అక్కరబోయిన రాంబాబు, రాగతి అచ్చుతారావు, ముగడ రాజారావు, ఒమ్మి అప్పలరాజు, గాది సత్యం, ధర్మారావు, బాలస్వామి, పీతల అవినాష్, గోలగాని పోలరావు, బుగత సత్యనారాయణ, మల్ల రవి కుమార్, నాయ గోపి, గోలగాని పురుషోత్తం, గాలి అప్పలరెడ్డి తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

రాజాంలో బస్ డిపో ఏర్పాటుకు ప్రతిపాదన

విజయనగరం: ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేరుస్తూ, రాజాం బస్ స్టేషన్ నిర్మాణానికి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ మంగళవారం శంఖస్థాపన చేశారు. సుమారు రూ.కోటి, 48 లక్షల ఖర్చుతో, 1.42 ఎకరాల విస్తీర్ణంలో 10 ఫ్లాట్ ఫారాలతో ఈ నూతన బస్ స్టేషన్ ను నిర్మించనున్నారు. రోజుకు 126 బస్సులు, సుమారు 450 ట్రిప్పులు వేసే ఈ బస్ స్టాండ్ ద్వారా, ప్రతిరోజూ దాదాపు 25 వేలమంది రాకపోకలు సాగించనున్నారు.

ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ, బస్ స్టేషన్ నిర్మాణం ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ గా పేర్కొన్నారు. రాజాంలో బస్ డిపో ఏర్పాటుకు కూడా ప్రతిపాదన చేస్తున్నట్లు చెప్పారు. దీనికి రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ కూడా సుముఖంగా ఉన్నారని వెళ్లడించారు. బస్ స్టేషన్, డిపో ఒకే చోట ఉంటే సౌకర్యంగా ఉంటుందని సూచించారు. దీనికోసం సుమారు 3 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు దీనిపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎంపి బెల్లాన చంద్ర శేఖర్, ఎమ్మెల్సి పాలవలస విక్రాంత్, ఎపీఎస్ ఆర్టీసి ఎండి ద్వారక తిరుమల రావు, చైర్మన్ మల్లికార్జున రెడ్డి, జోనల్ చైర్మన్ బంగారమ్మ, విజయనగరం జోన్ ఈడి సి రవికుమార్, మూడు జిల్లాల ప్రజా రవాణా అధికారులు ఏ.విజయ్ కుమార్, కె.వెంకటరావు, సిహెచ్ అప్పల నాయుడు, డిపో మేనేజర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆర్టీసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె.కె రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఈరోజు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఈరోజు మంగళవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకి స్వయంగా వచ్చి విన్నవించారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

గాంపలో నూతన సచివాలయ భవనం ప్రారంభం

రావికమతం, (విశాఖ సమాచారమ్): గొంప గ్రామంలో 40 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని 30 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్డును చోడవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మంగళవారం ప్రారంభించారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్లు సచివాలయ సైతు భరోసా, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నంబంధించినటువంటి భవనాలను ఏర్పాటు చేసిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని గాంధీ కలలు కన్న స్వరాజ్యం నేడు అవిశ్యుతమైందని అన్నారు స్థానిక ఎంపీపి పైలరాజు పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు కన్వీనర్ కంపాటి జగన్నాథరావు సర్పంచ్ గోవింద లతో కలిసి గ్రామంలో అన్ని వార్డులు తిరిగారు వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు కరవత్తా లలోని అంశాలను చదివి వినిపించారు ప్రభుత్వంపై సంతృప్తి ఉంటే మరో మరో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

మహిళా సాధికారతకు ప్రధాని మోదీ సహకారం జీజేపి నేత కరణంరెడ్డి

గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక పాతకర్రచానిపాలెం సామాజిక భవనం దగ్గర జాగృతి పాదుల సంఘం మహిళా సభ్యులను సంబర్ళ సే సమర్థన కార్యక్రమంలో బాగంగా బీజేపి గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు కలసి, ప్రదాని మోదీ తొమ్మిదేళ్ల సేవ సుపరిపాలన పేదల సంక్షేమంపై రూపొందించిన కరపత్రాలను అందజేసారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ప్రదాని మోదీ బ్యాంకులో జన్ ధన్ ఖాతాలను పెట్టి కరోన సమయంలో ప్రతి ఒక్కరికీ పదిహేనువందల రూపాయలు జమ చేసారని గుర్తుచేసారు. అంగన్ వాడీ కేంద్రాల ద్వారా గర్భిని స్త్రీలకు ,బాలింతలకు,పిల్లలకు పౌష్టికారం అందిస్తున్నారని చెప్పారు. ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి సదుపాయం,వంట గ్యాస్ సదుపాయం కలిపించింది బీజేపి ప్రభుత్వమని అన్నారు . కార్యక్రమంలో కరణం.భారతి,శరపల్లి అచ్చియ్యమ్మ, రామస్వామి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంఎస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ) బోధించుటకు గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. రాజు కోరారు. ఎంఎస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ)లో 55 శాతం మార్కులతో పాసై ఉండి నెట్/ ఎస్ఎస్ఈటీ/పీహెచ్ అర్హత కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాను సమర్పించి ఈ నెల 15వ తేదీన కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకి హాజరు కావాలని సూచించారు.

కనీస వేతనం 26వేలు ఇవ్వాలంటూ అంగన్వాడీలు ఆందోళన

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): కనీస వేతనం 26వేల జీతం సుప్రీంకోర్టు నిబంధనల మేరకు అమలు చేయాలంటూ అంగన్వాడి ఆసోసియేషన్ (ఏఐటీయూసీ) అనుబంధ సంఘం ఆధ్వర్యంలో నర్సీపట్నం డివిజన్ పరిధిలో ఆర్డీవో కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అబీద్ సెంటర్‌లో మానవహారాన్ని చేశారు. ప్లకార్డులు చేతబూని నినాదాలు చేపట్టారు. ఏఐటియుసి రాష్ట్ర సీనియర్ నాయకులు జెవి.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం సరైన రీతిలో స్పందించకపోతే రాష్ట్ర సచివాలయం ముట్టడి ఉంటుందని హెచ్చరిక జారీ చేశారు. వారి కనీస డిమాండ్ల పరిష్కరించకపోవడం శోచనీయమని తెలిపారు. మూడు సంవత్సరాలుగా టిపి, డిపి బిల్లులు చెల్లించలేదని అవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి అంగన్వాడీ కేంద్రాలను నెట్టుకు రావలసిన దుస్థితి నెలకొందన్నారు. ఏ నెలా కూడా ఒకటో తేదీకి జీతాలు అందే పరిస్థితి లేదన్నారు. అంగన్వాడీ కార్యకర్త విధుల్లో చనిపోతే కనీసం వారిని పట్టించుకునే నాధుడు కరువు య్యారన్నారు. రిటైర్మెంట్ సమయంలో కనీసం ఐదు లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించకపోవడం దారుణ మన్నారు. ప్రభుత్వ పింఛను మంజూరు చేసే విషయంలో కూడా చాలా అన్యాయం ఎదుర్కొంటు న్నాము అన్నారు. ప్రభుత్వ పథకాలు విషయంలో వివక్షత కొనసాగుతుండన్నా రుమీ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.అప్పలరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు రొంగల సత్య, వరలక్ష్మి, ఆశాజ్యోతి, కృష్ణవేణి, నవర మణి, చిన్నారి, రొంగలపాలెం సత్య, అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

పడవల్లో స్పెయిన్ వెళ్తూ 300 మంది అదృశ్యం

మూడు పడవల్లో వెళ్తున్న 300 మంది వలసదారులు అట్లాంటిక్ మహా సముద్రంలో అదృశ్యమయ్యారు. 15 రోజుల క్రితం వీరంతా సెనెగల్ నుంచి స్పెయిన్‌లోని కానరీ ఐలండ్స్‌కు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. ఒక బోటులో 200 మంది, మిగతా రెండు బోట్లలో ఒకదాంట్లో 65 మంది, మరో దాంట్లో 60 మంది ఉన్నట్లు వలసదారులకు సాయం చేసే 'వాకింగ్ బోర్డర్స్' సంస్థ తెలిపింది. అదృశ్యమైన వారు ఏమయ్యారో తెలియక వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

ఆఫ్రికా నుంచి కానరీ ఐలండ్స్‌కు వలసదారులు తరలిపోవడం ఇటీవలి కాలంలో సర్వసాధారణంగా మారింది. మరీ ముఖ్యంగా వేసవిలో ఇది మరింత ఎక్కువగా ఉంటోంది. గతేడాది 22 మంది చిన్నారులు సహా 559 మంది కానరీ ఐలండ్స్‌కు వెళ్లేందుకు ప్రయత్నించినట్లు ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ వలసల సంస్థ (ఐవీఎం) తెలిపింది. ఇలా వెళ్తూ గతేడాది 1,784 మంది వలసదారులు మరణించినట్లు వాకింగ్ బోర్డర్స్ పేర్కొంది. గతేడాది కానరీ ఐలండ్స్‌కు 15,682 మంది చేరుకున్నారని, అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఇది 30 శాతం తగ్గిందని స్పెయిన్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నుంచి గీతం విద్యార్థులు ఏపీ ఇన్నోవేషన్ అవార్డ్ అందుకున్నారు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గీతం విశ్వవిద్యాలయంగా నుంచి విద్యార్థి అవిష్కర్తల సమూహం, బృందం కోయాక్ట్. ప్రతిష్టాత్మకమైన ఏపిఎస్ఐహెచ్ఈ విద్యార్థి అవిష్కరణ బహుమతిని గెలుచుకొని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నుంచి గుర్తింపు పొంది, ఒక విశేషమైన ఘనత తొంచారు. కే ఉషశ్రీ దేవి, పీ నుషమ దేవి, (గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్), ఎం రాహుల్ (గీతం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) ఉన్న ఈ బృందం విశ్వవిద్యాలయం వెంచర్ డెవలప్మెంట్ సెంటర్ (వీడీసీ) లో తమ ఆలోచనను అభివృద్ధి చేశారు. దృష్టి సమస్య ఉన్న బాలికలు, మహిళల కోసం ఋతుక్రమ పరిశుభ్రత సమస్యలను పరిష్కరించడం వారి సంచలనాత్మక ఆలోచన, బిజ, లక్ష్యం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా కౌన్సిల్ (ఏపిఎస్ఐహెచ్ఈ) ద్వారా నిర్వహించబడే ఏపిఎస్ఐహెచ్ఈ విద్యార్థి అవిష్కరణ బహుమతి, రాష్ట్రంలోని విద్యార్థుల ద్వారా అభివృద్ధి చేయబడే వినూత్న ఆలోచనలను గుర్తిస్తుంది ప్రోత్సహిస్తుంది. ఈ సంవత్సరం, ఈ బహుమతి ప్రదానోత్సవములో, చాలామంది పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు తమ ప్రత్యేకమైన సమూనాలను చూపించి, భవిష్యత్తును మార్చడములో తమ సామర్థ్యాన్ని ప్రదర్శించారు.

ఆప్తా ప్రబంధన్ పురస్కారం కోసం దరఖాస్తులు

విజయనగరం: నేతాజి సుబాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా 23 జనవరి, 2024న ప్రకటించే ఆప్తా ప్రబంధన్ పురస్కారం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ వారు భారత ప్రభుత్వం ద్వారా విపత్తు నిర్వహణ రంగంలో వార్షిక జాతీయ అవార్డుగా ఏటాపబడే సుభాష్ చంద్రబోస్ ఆప్తా ప్రబంధన్ పురస్కారం ఏర్పాటు చేయబడిందని తెలిపారు. 2024వ సంవత్సరానికి గాను అవార్డును నామినేషన్లు విపత్తు నిర్వహణ రంగంలో భారత దేశంలోని వ్యక్తులు మరియు సంస్థలు చేసిన అద్భుత మైన కృషిని గుర్తించడానికి భారతప్రభుత్వం వార్షిక పురస్కారానికి దరఖాస్తులు తేదీ.01.07.2023న నుండి తేదీ.31.08.2023న వరకు వెబ్ సైట్ ద్వారా ఆహ్వానించడ మైనదని అన్నారు. దరఖాస్తుదారులు దరఖాస్తులను www.dmawards.ndma.gov.in వెబ్ సైట్ లో దాఖలు చేయవలేనని, దరఖాస్తు విధానమునకు సంబంధించి ఈ క్రింద సూచనలు తెలిపియున్నారు.

అవార్డులు:

మూడు అవార్డుల వరకు ఉంటాయి. సంస్థలు, వ్యక్తులు మరియు రెండు అవార్డులకు అర్హులు.

అవార్డులు పొందినవారు ఒక సంస్థ అయితే, దానికి దృఫికరణ పత్రం మరియు రూ.51 లక్షలు బహుమతి. ఈ నగదు బహుమతిని విపత్తు నిర్వహణ సంబంధిత కార్యకలాపాలను మాత్రమే సంస్థ ఉపయోగించుకోవాలి.

అవార్డు గ్రహీత ఒక వ్యక్తి అయితే, వివేతకు ఒక సర్టిఫికేట్ మరియు రూ.5.00 లక్షలు బహుమతి. ఒక సంస్థ దరఖాస్తు చేసుకున్నట్లయితే ఆ సంస్థ నుండి ఏ వ్యక్తి అయినా తన వ్యక్తిగత సామర్థ్యంతో అవార్డు కోసం దరఖాస్తు చేసుకొనుటకు అర్హుండకాదు.

అర్హత:

భారతీయ పౌరులు మరియు భారతీయ సంస్థలు మాత్రమే ఈ అవార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చు.

సంస్థాగత అవార్డు కోసం, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, విద్య/పరిశోధనా సంస్థలు. ప్రభుత్వేందర/యాసిపాం దళాలు లేదా మరేతర సంస్థలైన అవార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

అవార్డుకు ప్రమాణం:

దరఖాస్తుదారు భారతదేశంలో నివారణ, ఉపశమనం, సంసిద్ధత, రెస్పాన్స్, ప్రతిస్పందన, పునరావాసం, పరిశోధన, ఇన్నోలేషన్ లేదా ముందున్న హెచ్చరిక సంబంధిత పని వంటి విపత్తు నిర్వాహణ విభాగంలో పనిచేసిపుండాలి.

అప్లికేషన్ తప్పనిసరిగా విపత్తు నిర్వహణలో చేసిన పని వివరాలతో కూడి వుండాలి మరియు ఈ క్రింది వాటిలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ప్రాంతాలలో సాధించిన విజయాలను హైలెట్ చేయాలి.

మనుషులను రక్షించడం :

మనుషులు, పశుసంపద, జీవనోపాధి, ఆస్తి, సమాజం, ఆర్థిక వ్యవస్థ లేదా పర్యావరణంపై విపత్తు ప్రభావాన్ని తగ్గించడం.

విపత్తుల సమయంలో సమర్థవంతమైన ప్రతిస్పందన కోసం వనరులను సమీకరించడం మరియు అందించడం.

విపత్తు ప్రభావిత ప్రాంతాలు మరియు సంఘాలలో తక్షణ సహాయ చర్యలు.

విపత్తు నిర్వహణ యొక్క ఏ రంగంలోనైనా సాంకేతిక పరిజ్ఞానం యొక్క సమర్థవంతమైన మరియు వినూత్న ఉపయోగం.

ప్రమాదకర ప్రాంతాలలో విపత్తు తగ్గించే కార్యక్రమాలు.

ప్రతిస్పందన మరియు రిస్క్ తగ్గింపు కోసం సంఘాల సామర్థ్యాన్ని పొంపుదించడం.

విపత్తు రియల్ టైమ్ ప్రతిపాదనకు ప్రజలకు విపత్తు ప్రమాద సమాచారం యొక్క ముందస్తు హెచ్చరిక మరియు వ్యాప్తి.

విపత్తు నిర్వహణ యొక్క ఏ రంగంలోనైనా శాస్త్రీయ/సాంకేతిక పరిశోధన మరియు అవిష్కరణ.

విపత్తు అనంతర పునరుద్ధరణ మరియు పునరావాసం.

విపత్తు సమయంలో క్లిష్టమైన మౌళిక సదుపాయాలు మరియు ప్రాదమిక సేవల పనితీరు కొనసాగించుట.

నస్పద్ధత మరియు ప్రమాద తగ్గింపు కోసం ప్రజలలో అవగాహన కల్పించడం.

విపత్తు ప్రమాద నిర్వాహణకు సంబంధించిన ఏదైనా సేవలు.

దరఖాస్తు చేసే విధానం :

దరఖాస్తులను ఆన్ లైన్‌లో www.dmawards.ndma.gov.in దాఖలు చేయాలి.

ఆన్ లైన్ అప్లికేషన్ పూరించడానికి వివరణాత్మక సూచనలను చూడానికి పై మెను బార్ లోని సహాయం క్లిక్ చేయండి.

ఏ భారతీయ జాతీయ లేదా సంస్థ అయినా ఈ అవార్డు కోసం అభ్యర్థిని ప్రతిపాదించ వచ్చు. అభ్యర్థులు తమను తాము నామినేట్ చేసుకోవచ్చు.

తుది సమర్పణ తరువాత మాత్రమే నామినేషన్ పరిగనించబడుతుంది.

2024వ సంవత్సరానికి దరఖాస్తు దాఖలు చేయడానికి చివరి తేదీ 31.08.2023.

జిల్లా క్రీడాభివృద్ధి అధికారిని అభినందించిన కేఎన్వీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ చీఫ్ కోచ్, సూతన క్రీడాభివృద్ధి అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎల్ వి రమణ నీ ఆంధ్రప్రదేశ్ టెన్ని కోయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ ఎస్ వి సత్యనారాయణ మంగళవారం అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా టెన్నికోయిట్ అసోసియేషన్ అర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు జి రాజు, విజయనగరం జిల్లా చీఫ్ కోచ్ త్రి అచ్యుత కుమార్, బాస్కింగ్ కోచ్ అబ్బు. టైక్వాండో కోచ్ రమేష్, హ్యాండ్ బాల్ కోచ్ నాగేశ్వరరావు ఆఫీస్ ఇంచార్జ్ వేణు కుమార్, రాజు పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా క్రీడా అభివృద్ధికి జిల్లా క్రీడాభివృద్ధి సంస్థకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అనకాపల్లి జిల్లాలో అన్ని క్రీడలకు మంచి అవకాశాలు ఉన్నాయని ఆ అవకాశాలను బట్టి ఉన్నతమైన క్రీడాకారులను తయారు చేసి రాష్ట్రానికి క్రీడా భివృద్ధి సంస్థలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఈ సందర్భంగా కే ఎన్ వి సత్యనారాయణ కోరారు.

ప్రకృతి వ్యవసాయం చేపట్టే ఎస్.సి. రైతులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం : జాయింట్ కలెక్టర్

విజయనగరం: ఐటిడిఏ కార్పొరేషన్, ప్రకృతి వ్యవసాయ శాఖల సమన్వయం తో ప్రకృతి వ్యవసాయం చేయు చున్న షెడ్యూల్ కులాల రైతులకు రూ.10,000 ల విలువ గల విత్తనం మరియు ప్రకృతి వ్యవసాయంకు పనికి వచ్చే ఉపకరణాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు. పి.ఎం.జె.పి.వై. ప్రణాళిక క్రింద 2021-22 సంవత్సరానికి గాను పంపిణీ చేయుటకు జిల్లా సమన్వయ కమిటీ మీటింగ్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జరిగింది. ఇంకా ఎక్కువ మంది ఎస్సి రైతులలో ప్రకృతి వ్యవసాయం చేయించమని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించడం జరిగింది. ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి అవకాశం సద్విని యోగం చేసి కొన వలసిందిగా షెడ్యూల్ కులాల రైతులను కోరడం అయినది. ఈ సమన్వయ కమిటీ మీటింగ్ కు సంయుక్త వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ శాఖ, ఎస్.సి. కార్పొరేషన్ ఇ.డి., డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్, ప్రకృతి వ్యవసాయం , ఏ.పి. సీడ్స్, ఏ.పి. ఆగ్రోస్ వారు హాజరైనారు.

జగనన్న సురక్ష పథకం మంచి కార్యక్రమం

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం గొర్లివానిపాలెం సచివాలయం వద్ద సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, ఎంపీపీ పైల వెంకట పద్మ, లక్ష్మి శ్రీనివాసరావు , జడ్పీటీసీ పైల న్యాసరాజు పాల్గొని దీనిలో భాగంగా 11 రకాల సేవలు యూజర్ ఛార్జీలు లేకుండా ఉచితంగా కుల, ఆదాయ, జనన, మరణ, ఎఫ్ ఎం సి, ధ్రువీకరణ పత్రాలు, కొత్త రేషన్ కార్డ్, హౌస్ హోల్డ్ స్టిఫ్టింగ్ మరియు అనేక సేవలలో దరఖాస్తు చేసుకున్న వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు.రాష్ట్రంలో అరుహులైన కుటుంబాలకు మేలు చెయ్యడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని, ప్రజల వద్దకే పాలన తీసుకురావాలనే ఉద్దేశంతో జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ మరియు వాలంటరీ వ్యవస్థను ప్రారంభించి నూతన శకానికి నాంది పలికిన ఘనత జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలు అధికారుల చుట్టూ తిరిగే ఇబ్బందులు తప్పాయని దీనికి మనమందరం జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞులై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, గొర్లివానిపాలెం ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, ఉప సర్పంచ్ రామారావు, తహసిల్దార్ కనకరావు, భరణికం సర్పంచ్ పెదిరెట్ల పూజ శేఖర్, ఎంపీటీసీ సప్ప ప్రభ సన్యాసిరావు, వైస్.సి నాయకులు అంజిరెడ్డి , బొద్దపు చిన్నారావు, భాస్కర్, రెడ్డి శ్రీనివాసరావు, బొంది అచ్చిబాబు, ప్రభుత్వ అధికారులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

8వ దక్షణ భారత వాడోకై కరాటే ఛాంపియన్ షిప్ ట్రోఫీ ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అల్ ఇండియా వాడొకై కరాటే డో అసోసియేషన్ వారి ఆద్వర్యం లో జూలై 16వ తేదీ న మధురిపాలెం అంబేద్కర్ ఇండోర్ hall విశాఖపట్నం లో జరగబోవు 8వ దక్షణ భారత కరాటే పోటీల ట్రోఫీ ను ఈ రోజు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయం లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో 14వ వార్డ్ కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజు గారు,డ్రగ్స్ ఫోర్స్ ప్రెసిడెంట్ మరియు వైసీపీ మహిళా నాయకురాలు శ్రీమతి పేడాడ రమణికుమారి, సౌత్ ఇండియా వాడొకై కరాటే సంఘం అధ్యక్షులు చిగురుపల్లి నరేష్ కుమార్, ap వాడో కై కరాటే డో అసోషియేషన్ అధ్యక్షుడు కే శివ గణేష్,వైస్ ప్రెసిడెంట్ apwka వంశి,వాసుదేవరావు అర్గనైజింగ్ సెక్రటరీ,కె గౌరీశంకర్,కే వినయ్,గోవర్ధన్ సాయి,రాజేశ్వరి,కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

కోడిగుడ్డు మంత్రికి పవన్‌కళ్యాణ్‌ను విమర్శించడమే పని

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): కోడి గుడ్డు మంత్రి అమర్‌నాథ్ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌ను విమర్శించడం తప్ప వేరే పని లేదని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఘాటుగా విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మంత్రి అమర్‌నాథ్ పవన్‌కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రానికి ఐటి శాఖ మంత్రిగా ఉండి కమిడియన్‌లా కామెడీ చేస్తుంది నువ్వు కాదా అని ప్రశ్నించారు. పరిశ్రమల గురించి అడిగితే కోడి గుడ్డు స్టోరీ చెప్పి నువ్వుల పాలైన విషయం మర్చిపోయారా అని అన్నారు. పవన్‌కళ్యాణ్‌ను తిట్టడం వలనే అమరనాథ్‌కి మంత్రి పదవి ఇచ్చారన్నారు. అందుకే ఎప్పుడు పవన్‌కళ్యాణ్ సభలు పెట్టినా వెంటనే మీడియా ముందుకు వచ్చి లేనిపోనివి ఆరోపణలు గుప్పించడం అలవాటు అయిపోయిందన్నారు. దేశంలో ఏపిని గంజాయికి అడ్డాగా మార్చింది వైసిపి నాయకులేనన్నారు. ఇక్కడ పరిశ్రమలు లేక రాష్ట్రంలో యువత పక్క రాష్ట్రాలకు వలస వెళుతుంటే ఐటి శాఖా మంత్రిగా ఉండి పవన్ కళ్యాణ్‌ను విమర్శించడం తప్ప చేసేది ఏమి లేదని ఆరోపించారు. పవన్‌కళ్యాణ్‌ను తిట్టడం వల్ల మీరు ఊహించిన పదవి వచ్చింది కాదా...ఇప్పటికైనా ఆ పదవికి న్యాయం చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అడ్డేపల్లి గణేష్, గొలుగొండ మండల అధ్యక్షులు గంటెం దొరబాబు, గొలుగొండ మండల సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ వాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, వాసం వెంకటేష్, కర్రి సంతోష్, ఠాగూర్, గొలుగొండ ఎంపిటిసి అభ్యర్థి బాలకుమారి తదితరులు పాల్గొన్నారు.

లోక్ సభ మాజీ సభ్యులు గడ్డం గంగారెడ్డి వర్ధంతి (మార్చి 20)

గడ్డం గంగారెడ్డి తెలుగుదేశం పార్టీ రాజకీయ నాయకుడు, లోక్ సభ సభ్యులు. నిజామాబాదు జిల్లా, జక్రాన్‌పల్లె మండలంలోని కేక్‌పల్లిలో 1933, జూలై 12న రాజారెడ్డి, నర్సమ్మ దంపతులకు జన్మించిన గంగారెడ్డి, నిజాం కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నారు . ఈయన భార్య కాంతమ్మ. వీరికి ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. 1956 లో నిజామాబాదు జిల్లా, పక్కల గ్రామ సర్పంచిగా ప్రజా జీవితాన్ని ప్రారంభించి, ఆ పదవిలో 1960 దాకా కొనసాగారు .

మూడు సార్లు లోక్ సభకు ఎన్నికైన గంగారెడ్డి తొలిసారి 1991 లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నిజామాబాదు నియోజకవర్గం నుండి 10వ లోక్‌సభకు ఎన్నికై 1996 దాకా పనిచేశారు . ఆ తర్వాత రెండేళ్ల విరామం తర్వాత 1998 లో తిరిగి 12వ లోక్‌సభకు ఎన్నికయ్యారు . 1999లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో కూడా గెలిచి 13వ లోక్ సభలో 2004 వరకు పార్లమెంటు సభ్యునిగా పనిచేశారు . లోక్ సభ సభ్యునిగా గంగారెడ్డి అనేక కమిటీలలో పనిచేశారు . ముఖ్యంగా నీటి వనరులు, పట్టణ వ్యవహారాలు, ఉపాధి, గ్రామాభివృద్ధి మంత్రిత్వ సలహా సంఘాల్లో చురుకుగా పనిచేశారు .

2004 లో తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీలో చేరి డిచ్‌పల్లి నియోజకవర్గం నుండి అంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికయ్యారు . 2008లో శాసనసభకు రాజీనామా చేసి, మధ్యంతర ఎన్నికల్లో తిరిగి అదే స్థానం నుండి గెలుపొంది 2009 వరకు శాసనసభ్యునిగా కొనసాగారు . 2009 లో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో డిచ్‌పల్లి నియోజకవర్గం తొలగించబడింది. 2009 లో తెరాస పార్టీ నిజామాబాదు లోక్ సభ అభ్యర్థిత్వాన్ని ఆశించి గంగారెడ్డికి నిరాశ ఎదురై, తెరాసను వదిలి కాంగ్రెసు పార్టీలో చేరారు . 2012 లో గంగారెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరు హైదరాబాద్‌లోని తన నివాసంలో మార్చి 20 2017 న కన్నుమూసారు.

డా. జొన్నలగడ్డ ప్రమోద్ కుమార్
9490833108.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 59 కేసులు. 499 మందితో దిశ యాప్ డౌన్లోడ్ చేయించిన పోలీసులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర పోలీస్ కమిషనర్ Dr. సి.యం త్రివిక్రమ వర్మ, ఐ.పీ.ఎస్., వారి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది, ఇనుక, మద్యం, NDPS కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

నగరంలో పలు ప్రాంతాలలో 29 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, పెట్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్పరినామాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలను, పార్సెల్ గోడౌన్లను మరియు షాపులను తనిఖీ చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 42 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 59 కేసులు నమోదు చేయబడ్డాయి, ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు 1824 నమోదు చేశారు. ఆటో వయోలెషన్ కేసులు 170 నమోదు చేశారు.

నగర సి.పి ప్రత్యేక ఆదేశాలతో నగరంలోని మహిళలకు, విద్యార్థినులకు మరియు ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పిస్తూ 499 మందితో దిశ యాప్ డౌన్లోడ్ చేయించారు.

నగర పోలీసులు వాహన తనిఖీలు, ఎన్నోక్సెంట్ కేసులు నమోదు చేయడం, విజబుల్ పోలీసింగ్ నిర్వహించడం,దిశా పెట్రోలింగ్,బీచ్ సాండ్ బండ్ బస్తి నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.

మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్,లోన్ యాప్స్,ఓటిపి ఫ్రాడ్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

నగరంలో పెదగంట్యాడ, గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికులు వారి సమస్యల కై పోర్టు యాజమాన్యంకి వ్యతిరేకంగా చేపడుతున్న ఆందోళనలు సామరస్య వాతావరణం లో జరిగే విధముగా పటిష్ట బందోబస్తు చర్యలు ఏర్పాటు చేయడం జరిగినది.

సి.పి అదేశాలతో నిర్వితామముగా పనిచేయు రెండు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పూర్తి స్థాయి సిబ్బందితో మూడు షిఫ్టుల నిర్వహించడం జరుగుతుంది. నగరంలోని తగరపువలస మరియు ఆగనంపూడి సమీపంలో ఏర్పాటు చేసిన ఈ చెక్ పోస్టులు నిరంతరం వాహన తనిఖీలు చేస్తూ ఎటువంటి ఆక్రమ రవాణా జరగకుండా నగర భద్రత ను మరింత పటిష్టం చేయడం జరిగింది.

చీపురుపల్లిలో పర్యటించిన ఆహార కమిషన్ సభ్యుడు

విజయనగరం: రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి. కాంతారావు విజయనగరం జిల్లా తనిఖీల్లో భాగంగా చీపురుపల్లి సివిల్ సప్లై ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను సందర్శించి ఆహార ధాన్యాల లభ్యత నాణ్యత ను పర్యవేక్షించి, స్టాక్ వివరాలు తో కూడినటువంటి బోర్డు విధిగా ఉండాలని గౌడౌన్ ఇంచార్జ్ గారికి పలు సూచనలు తో కూడిన హెచ్చరికలు జారీ చేశారు. అదేవిధంగా జి. అగ్రహారం వద్ద గల ఎండియం వెహికల్ లో రెండు సైస్ బ్యాగులు మరియు పంచదార ప్యాకెట్ల విషయంలో వివరాలకు తగ్గ లభ్యత లేని కారణంగా కేసు నమోదుకు ఆదేశించారు. కర్లం వద్ద గల రేషన్ డిపోలో రైస్ వివరాలకు తగ్గ లభ్యత 6 బ్యాగులు లేని కారణంగా కేసు నమోదు చేయాలని చెప్పారు. తదనంతరం రేషన్ డిపో అర్బాంతరంగా మూసివేయడం కారణంగా నదర్ డీలర్ కి మెమో జారీ చేయమని డిటిక సూచించారు. చీపురుపల్లి లో గల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల మధ్యాహ్న భోజన ఆహార పథకానికి సంబంధించి పర్యవేక్షణలో భాగంగా ఆహార నాణ్యతను పరిశీలించి స్టార్ రికార్డుకు సంబంధించి 400 గుడ్లు అదనంగా ఉండడం మూలాన సదరు పాఠశాల ఇన్చార్జికి మేము జారీ చేయవలసిందిగా విద్యాశాఖ ఎంఈఓని ఆదేశించారు.

అంగన్వాడీల అరెస్టులు గర్హనీయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని విశాఖ జిల్లాలో అంగన్వాడీలు చేపట్టిన 36 గంటల మహాధర్నా చేపట్టిన అంగన్వాడీల అక్రమ అరెస్టులు గర్హనీయం. సానుకూలంగా స్పందించి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, రెచ్చగొట్టేలా వ్యవహరించడం సరికాదు. ఐసిడిఎస్ పరిరక్షణ, అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఇఎస్ఐ, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

అంగన్వాడీ కేంద్రాలను బలోపేతపరిచే కుట్రలకు స్వస్తిచెప్పి బలోపేతానికి చర్యలు చేపట్టాలి. తక్షణమే 11 డిమాండ్లు పరిష్కారానికి చొరవచూపాలి.

అర్హత ఉన్నప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని.. ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండానే ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏనుత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి, విజయవంతంగా అమలుచేస్తున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ వెల్లడించారు. మంగళవారం మంత్రి వేణుగోపాలకృష్ణ.. కాజులూరు మండలం, జగన్నాథగిరి గ్రామంలో గ్రామసచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరయ్యారు. గ్రామ సచివాలయం పరిధిలో ఇంటింటా సర్వే చేసి తీసుకున్న దరఖాస్తులను జగనన్న సురక్ష శిబిరంలో పరిశ్కరిస్తున్న విధానాన్ని మంత్రి వేణుగోపాలకృష్ణ పరిశీలించారు. ఈ జగనన్న సురక్ష శిబిరంలో మొత్తం 370 మందికి కుల, ఆదాయ, ఇతర ధ్రువీకరణ పత్రాలుతో పత్రుత్య సేవలు అందించడం జరిగింది. మంత్రి వేణుగోపాలకృష్ణ స్వయంగా కొందరికి కుల, ఆదాయ ధ్రువీకరణపత్రాలను అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, ముయ్యేషన్లు, ఆధార్‌కు ఫోన్ నెంబరు అనుసంధానం, సీసీఆర్ఐ కార్డులు, కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, కుటుంబ వివరాల్లో మార్పులు వంటి 11 రకాల సేవలను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా వివిధ పథకాలకు సంబంధించి ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే గుర్తించి వారికి కూడా ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. కులం, మతం, వర్గం, పార్టీలతో సంబంధం లేకుండా నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్లు మంత్రి వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక, జగన్నన్న అమ్మ ఒడి, వై.ఎస్.ఆర్.నేతన్న నేస్తం, వైఎస్సార్ కాపునేస్తం తదితర పథకాల ద్వారా జగన్నథగిరి గ్రామ లబ్ధిదారులకు జరుగుతున్న లబ్ధి వివరాలను మంత్రి వేణుగోపాలకృష్ణ వివరించారు. కార్యక్రమంలో జెడ్‌పీటీసీ సుబ్బారావు, ఎంపీపీ ఎం.భారతి మురళి, ఎంపీటీసీ లక్ష్మి, తహసీల్దార్ సాయి సత్యనారాయణ, ఎంపీడీవో రతన్ రాజు, జగన్నాథగిరి గ్రామ సర్పంచ్ అచ్యుతాంబ అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలపై ఎలాంటి దాడులు జరక్కుండా అవగాహనా సదస్సులు : కలెక్టర్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ జిల్లా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎప్పుడూ శాంతియుత వాతావరణం నెలకొనేలా.. ఎస్సీ, ఎస్టీలపై ఎలాంటి దాడులు జరక్కుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్ల తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ వివేకానందహాల్‌లో కలెక్టర్ డా. కృతికా శుక్ల అధ్యక్షతన జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు, ఎస్పీ ఎన్.సతీష్ కుమార్, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.మహేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ ట్రైనీ కలెక్టర్ భార్గవ్ తేజ, జిల్లా అధికారులు హాజరైన ఈ సమావేశంలో తొలుత జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి డీవీ రమణమూర్తి.. గత సమావేశంలో చర్చించిన అంశాలపై కార్యాచరణను వివరించారు. అనంతరం జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేసులు, వాటి విచారణలో పురోగతి, బాధితులకు పరిహారం పంపిణీ, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు, విద్యార్థుల చదువుల్లో పురోగతి తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

సాంఘిక సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి చర్యలు: కలెక్టర్ కృతికా శుక్ల

జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్ల మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నేతృత్వంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరక్కుండా చూడటంలో జిల్లా పోలీస్ శాఖ మంచి పనితీరు కనబరుస్తోందని.. వారిది వంటి వినూత్న కార్యక్రమాల అమలులో ప్రత్యేకతను చాటుతోందని పేర్కొన్నారు. ఇందుకు ఆ శాఖకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను క్రమంతప్పకుండా నిర్వహించడంతో పాటు పీస్ కమిటీల సమావేశాలు ఫలప్రదంగా జరుగుతున్నట్లు వివరించారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితంగా కుల, ఆదాయ ధ్రువీకరణపత్రాలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు చట్టం మేరకు పరిహారం అందజేయడంలోనూ సత్వర న్యాయం జరిగేలా చూడటంలోనూ జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 2020-23 కేసులకు సంబంధించి ఈ నెల 7వ తేదీ వరకు చూస్తే బాధితులకు చట్టం పరిధిలో రూ. 3.24 కోట్లు పరిహారం మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని.. కత్తిపూడి బాలుర హాస్టల్, శంఖవరం బాలుర హాస్టల్, కుని బాలికల హాస్టల్ కొత్త భవనాలకు రూ. 60 లక్షల చొప్పున జిల్లా ఖనిజ ఫౌండేషన్ నిధులను మంజూరు చేశామని.. ఏటి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. జగన్నాయకీపూర్ సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ భవనం అందుబాటులోకి వచ్చినట్లు వెల్లడించారు. అదే విధంగా బాలాజిచెరువు సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర హాస్టల్ పనులకు ఎంపీ, ఎమ్మెల్యే నిధులు మంజూరైనట్లు వివరించారు. హాస్టళ్లలోని పిల్లలకు విద్యా పరంగా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి పరీక్షల్లో హాస్టళ్ల పిల్లలు ప్రతిభకనబరిచారని.. జగనన్న ఆణిముత్యాలు రాష్ట్రస్థాయి పురస్కారాలు కూడా లభించాయన్నారు. మరింత మెరుగైన ప్రతిభ కనబరిచేలా చేసేందుకు ఈ ఏడాది నుంచి ప్రత్యేక ట్యూటర్లను కూడా నియమిస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్ల వివరించారు. ప్రతి నెల చివరి శుక్రవారం ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సామరస్యంతో జీవించాలి: జెడ్‌పీ ఛైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు

జెడ్‌పీ ఛైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ 76 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఇంకా అక్కడక్కడ ఎస్సీ, ఎస్టీలపై దాడి ఘటనలు చోటుచేసుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు జరక్కుండా విస్తృత జనజాగృతితో ప్రజలందరూ సామరస్యపూర్వకంగా జీవించేలా చూడాల్సిన అవసరముందన్నారు. సీఎస్ఆర్, ఎంపీ ల్యాడ్స్, డీఎంఎఫ్ ఇలా వివిధ వనరుల ద్వారా దాదాపు రూ. 4 కోట్ల నిధులను సమీకరించి జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి కృషిచేస్తున్న జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. జగనన్న విద్యా దీవెన, విదేశీ విద్యా దీవెన వంటి పథకాలపై ఎస్సీ, ఎస్టీలకు విస్తృత అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా విప్పర్తి వేణుగోపాలరావు సూచించారు.

కీలక అంశాలపై సమీక్ష చర్చ:

సమావేశంలో జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దొకుబూర్ భద్రం, డా. మోకా పవన్ కుమార్, బండి పీరలింగేశ్వరరావు, గంగనమ్మ (శివాధీదేవ్, పిల్లి జ్యోతి పాల్గొని వివిధ కీలక అంశాలను సమావేశం ముందుంచారు. వివిధ కేసులో పురోగతి, కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని పారిశుధ్య కార్మికుల సంక్షేమం, పండుల పెంపకందారులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు, పిగ్ ఫార్మ్‌ల ఏర్పాటుకు సహకారం, పంచాయతీల పరిధిలో పారిశుధ్య కార్మికులకు నమాన వేతనాలు, అన్నమ్మ గాటే చెరువు అభివృద్ధి, ఎస్టీ, ఎసిటీ అట్రాసిటీస్ కేసుల్లో బాధితులకు పరిహారం పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. ఎన్నడూలేని విధంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కుల, ఆదాయ, ఇతర ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా అన్నమ్మగాటే చెరువు అభివృద్ధికి చర్యలు తీసుకున్నందుకు కలెక్టర్ డా. కృతికా శుక్లకు ధన్యవాదాలు తెలిపారు. డివిజన్ స్థాయిలోనూ విజిలెన్స్ కమిటీ సమావేశాలు ఫలప్రదంగా జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీపీఎంఓ సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చిన అంశాలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ కృతికా శుక్ల తెలిపారు. సమావేశంలో జెడ్‌పీ సీఈవో ఎ.రమణారెడ్డి, అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్, ఇన్‌ఛార్జ్ డీఆర్‌వో కె.శ్రీరమణి, కాకినాడ ఆర్‌డీవో ఎస్‌వీ సత్యనారాయణ, పెద్దాపురం ఆర్‌డీవో జె.నీతారామారావు, ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ అప్పారావు, కాకినాడ డీఎస్పీ కె.మురళీకృష్ణారెడ్డి, పెద్దాపురం డీఎస్పీ కె.లతాకుమారి, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

ప్రజలకు ఆరోగ్యకరమైన, సురక్షిత ఆహారాన్ని అందించాలి

విజయనగరం: వినియోగదారులకు, ప్రజలకు పరిశుభ్ర వాతావరణంలో, రుచికరమైన పద్ధతుల్లో ఆహారాన్ని తయారుచేసి అందించడం ద్వారా వారి ఆదరణ పొంది హోటల్ వ్యాపారంలో వృద్ధి చెందడం సాధ్యపడుతుందని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ అన్నారు. ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం ద్వారా ఫిదుల్లో, రోడ్డు ప్రక్కన పుండే హోటళ్లలో లభించే ఆహారం పరిశుభ్రంగా పుండదని, ఆరోగ్యానికి మంచిది కాదనే భావన పొగొట్టాలని పీది వ్యాపారులకు జె.సి. పిలుపునిచ్చారు. భారత ఆహార ప్రమాణాల సంస్థ, పీధి వ్యాపారుల జాతీయ సంస్థ, ఆహార కల్తీ నిరోధక విభాగంతో కలసి సురక్షిత ఆహారాన్ని అందించడం అనే కార్యక్రమంలో భాగంగా నగరంలోని పీధి వ్యాపారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించాయి. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పీధి హోటళ్లలో లభించే ఆహారం రుచికరంగా పుంటుందనే ఉద్దేశ్యంతో ప్రజలు యా హోటళ్లలో ఆహార పదార్థాల వైపు మొగ్గు చూపుతుంటారని, ప్రజలు పుంచిన నమ్మకాన్ని కాపాడుకొనే విధంగా తమ హోటళ్లను పరిశుభ్ర వాతావరణంలో నిర్వహిస్తూ, ఆహారాన్ని తయారు చేయడంలో శుచికరమైన పద్ధతులు పాటించాలన్నారు. అప్పుడే ఆ హోటల్ ప్రజారణ పొంది వ్యాపారం అభివృద్ధి చెందుతుందన్నారు. శిక్షణలో నేర్చుకున్న విధానాలను రోజువారీ వ్యాపారంలో పాటించడానికి ప్రయత్నించాలన్నారు. పీధి వ్యాపారులు శుచికరమైన విధానాలను అవలంబిస్తే వారికి ప్రభుత్వ పథకాల కింద రాయితీలు అందించడం, తక్కువ వడ్డీకి రుణాలు అందించడం పంటి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

దేశంలోని ప్రతి ఒక్కరికీ సురక్షిత ఆహారాన్ని అందించే ఉద్దేశ్యంతో భారత ఆహార (ప్రమాణాల సంస్థ(ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ) ఈ కార్యక్రమం చేపడుతోందని ఆహార కల్తీ నిరోధకశాఖ అసిస్టెంట్ కంట్రోలర్ ఎన్.ఈశ్వర్ అన్నారు. ప్రతి ఒక్క పీధివ్యాపారి ఈ సర్టిఫికెట్ కలిగి పుండాలని, తన వ్యాపార నిర్వహణకు ఇచ్చిన సర్టిఫికెట్‌ను హోటల్ ముందు ప్రదర్శించాలని చెప్పారు. పరిశుభ్రకర పద్ధతుల్లో ఆహారాన్ని తయారు చేయడంపై పీధివ్యాపారులకు ఆహార ఉత్పత్తుల తయారీ సంస్థ నెస్లే సహకారంతో ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

దేశవ్యాప్తంగా పీధివ్యాపారులను గుర్తించి నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా సంస్థతో కలసి ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వినియోగదారుల మండలి కార్యదర్శి మూర్తి సత్యనారాయణ చెప్పారు. హోటల్ పరిసరాలు పరిశుభ్రంగా, అందంగా పుంచడం ముఖ్యమని చెప్పారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందేవారికి ఇచ్చే సర్టిఫికెట్‌లను జె.సి. ఆవిష్కరించారు. కార్యక్రమంలో నెస్లే మేనేజర్ వాసిం అహ్మద్, ఫుడ్ సేఫ్టీ అధికారులు పి.వెంకటరమణ, నాగల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

పెరుగు బజార్ రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పెరుగు బజారు నుండి రైల్వే స్టేషన్ రెళ్లే రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన అనకాపల్లి జోన్ పరిధిలోని 81, 83 వార్డుల పరిధిలో చింతా వారి వీధి, ఫూల్ బాగ్ రోడ్డు, పెరుగు బజార్, రైల్వే స్టేషన్ రోడ్డు, జివిఎంసి డంపింగ్ యార్డ్ తదితర ప్రాంతాలలో 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మి శొజన్యతో కలిసి పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెరుగు బజార్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. జివిఎంసి అనకాపల్లి జోనల్ కార్యాలయానికి పద్ద ఉన్న డంపింగ్ యార్డ్ మార్పు చేసేందుకు స్థల పరిశీలన జరిగిందని, స్థలం జివిఎంసి ఆధీనంలోకి వచ్చిన వెంటనే డంపింగ్ యార్డ్ ను తరలించడం జరుగుతుందని కమిషనర్ తెలియజేశారు. ప్రస్తుతం డంపింగ్ యార్డ్ లో వెత్త ఎంత సేకరిస్తున్నారు, అలాగే కాపులప్పాద డంపింగ్ యార్డ్ కు ఎంత వెత్త తరలిస్తున్నారని ప్రధాన వైద్యాధికారిని ఆరా తీశారు. నగర సుందరీకరణ లో భాగంగా అనకాపల్లి జోన్ మొత్తం స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో ప్రథమ స్థానం వచ్చేందుకు అధికారులు విశేష కృషి చేసి, నగర పౌరులను చైతన్యవంతులను చేయాలని తద్వారా స్వచ్ఛ సర్వేక్షన్ కు మంచి ఫీడ్ బ్యాక్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు.

నూకాంబిక అమ్మవారి మందిరం నుండి ఫూల్ బాగ్ జంక్షన్ వరకు ప్రధాన రహదారి ఇరువైపులా కాలువలు ఏర్పాటు చేయాలని, అలాగే అమ్మవారి గుడి వెనక కాలనీకి రోడ్డు, కాలువలు మంజూరు చేయాలని, రాజీవ్ గాంధీ స్టేడియంలో విద్యుత్ దీపాలు, మరుగుదొడ్లు, స్టేడియం ఫ్లోర్ మరమ్మత్తులు మొదలైన పనులు చేయడంతో పాటు గౌరీ పరమేశ్వరి పార్కు పర్యవేక్షణ లేనందున పార్కును పర్యవేక్షించేందుకు పర్యవేక్షకుడిని ఏర్పాటు చేయాలని స్థానిక కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా, ఆయన స్పందిస్తూ స్థరతగమనీ అవకాశం ఉన్న పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తూ, మిగిలిన పనులు అంచెలంచలగా చేపడతామని హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో జివిఎంసి పట్టణ ప్రణాళిక అధికారి నునీత, ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ ఎస్.వి.రమణ, పర్యవేక్షక ఇంజనీరు రామ్మోహనరావు, కార్యనిర్వహక ఇంజనీర్ విరంజీవి ఇతర జివిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన పైతిత్లమ్మ పండగ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ అనకాపల్లి పరిధిలోని, 84వ వార్డు, కొండకొప్పాక లోని శ్రీ పైతిత్లి అమ్మవారి పండుగ మంగళవారం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. తెల్లవారుజామునుండి భక్తులు తాకిడితో అమ్మవారి ఆలయ ప్రాంతం సందడిగా మారింది. మహిళలు ఆలయానికి తరలివచ్చి అమ్మవారి కి మొక్కులు తీర్చుకున్నారు. మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్య నారాయణ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అయనను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో 84వ వార్డు కార్పొరేటర్ మాధురిబెట్టి చినతల్లి- సీలబాబు, రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, 84వ వార్డు నాయకులు సిరపపల్లి సన్యాసి రావు, కొప్పాక బాబురావు, గిరి, మురళీ, కసిరెడ్డి సత్యనారాయణ, గోవింద, క్లస్టర్ ఇంచార్జి తలారి కాశీ నాయుడు, గోపాలరావు, పిల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

భారతీదేశం అంతిటా ఒక సంపత్తిరంరోపు గానే తీమ యూప్ కౌన్‌రోడీలను రెట్టింపు చేస్తూ 200 మిలియన్లకు చేర్చిన షాప్టీ

బెంగళూరు: భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైపర్ వాల్యూ ఫ్లాట్‌ఫారమ్, షాప్టీ, టియర్ - 2 మరియు టియర్ -3ం ప్రాంతాలలో రెండు సంవత్సరాల పాటు మూహాన్నతమైన ఎలువను అందించి, 200 మిలియన్ షాప్టీ యాప్ డౌన్‌లోడ్‌ల మైలురాయిని అధిగమించింది. ఈ ఫ్లాట్‌ఫారమ్ తమ రెండవ వార్షికోత్సవాన్ని జరుపుకోవడానికి, షాప్టీ యొక్క రెండవ ఎడిషన్ మెగా వార్షికోత్సవ సేల్ ఇటీవల ఫ్లాట్‌ఫారమ్ పై నిర్వహించబడినది. విక్రయ సమయంలో, చీరలు, పురుషుల టీ-షర్టులు మరియు కుర్తీలు అత్యధికంగా షాపింగ్ చేయబడిన ఉత్పత్తుల జాబితాగా ఈ ప్లాట్‌ఫారం పై నిలవటం తో పాటుగా విక్రయించబడిన యూనిట్ పరంగా 2X పెరుగుదలను చూసింది.

అధిక ఎలువను కోరుకునే కస్టమర్‌లు గత రెండు సంవత్సరాలుగా షాప్టీ కోసం డిమాండ్‌ను పెంచారు, 60% కంటే ఎక్కువ మంది టియర్ -3 నుంచిట్‌ల నుండి వచ్చారు. ఆకర్షణీయమైన ధరల బ్యాండ్‌లలో విస్తృత శ్రేణి ఉత్పత్తులు, ఫ్లిప్‌కార్ట్ బ్రాండ్ యొక్క విశ్వాసం మరియు వాయిస్ మరియు ఇమేజ్ సెర్చ్, మాతృభాషలో సంభాషించే అవకాశం వంటి వినూత్నమైన మరియు కస్టమర్-స్నేహపూర్వక ఫీచర్లు మరియు ముఖ్యంగా, AI-ఆధారిత చాట్‌బాట్‌లు ఈ స్వీకరణకు తోడ్పడటంలో కీలకపాత్ర పోషించాయి.

షాప్టీ హెడ్ కపిల్ తిరాని మాట్లాడుతూ, "షాప్టీలో, సరసమైన ధరలలో ఒక బటన్‌ను నొక్కితే అనేక వస్తువులు లభిస్తాయనే అనమానమైన అనుభూతిని పొందడానికి భారతీయులకు శక్తినివ్వాలని మేము కోరుకుంటున్నాము. షాప్టీ భారతదేశం అంతటా తమ కార్యకలాపాలు విస్తరిస్తుంది మరియు దాని వినియోగదారులకు ఎంపిక చేసుకునేందుకు తగిన అవకాశాలు అందిస్తుంది. షాప్టీ , రెండు సంవత్సరాల వార్షికోత్సవం, మేము వేడుక జరుపుకోవడానికి ఒక కీలకమైన సందర్భం, మరియు మా కస్టమర్‌లతో ఈ ఆనందాన్ని పంచడానికి మేము మా ప్లాట్‌ఫారమ్‌లో మెగా వార్షికోత్సవ విక్రయాన్ని ప్రారంభించాము. మేము తొలుత కార్యక్రమాలు ప్రారంభం నుండి విస్తరణ వరకు షాప్టీ బృందానికి ఈ ప్రయాణం అపూర్వ మైనది, మరియు ప్లాట్‌ఫారమ్ యొక్క అధిక స్వీకరణ మా కస్టమర్‌ల మారుతున్న అవసరాలకు అనుగుణంగా మారేందుకు మాకు ప్రేరణగా నిలుస్తుంది" అని అన్నారు.

64 ఏళ్ల వయసులో డిప్యూటీ స్పీకర్ సాహసం

విజయనగరం: విజయనగరం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర శాసన సభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి తన వయసును సైతం లెక్క చేయకుండా సాహసం చేశారు. గంట పాటు నీటిపై తేలియాడుతూ యోగ సాధన చేసి అందరినీ ఆశ్చర్యకితులను చేశారు. క్రీడా రంగ విశిష్టతను, క్రీడల ప్రాధాన్యతను నేటి యువతరానికి తెలియజేయాలనే సంకల్పంతో ఆయన చేపట్టిన కార్యక్రమం విజయవంతంగా సాగింది.

జాతీయ స్విమ్మింగ్ పూల్ దేను పురస్కరించుకొని మంగళవారం స్థానిక ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సులోని స్విమ్మింగ్ పూల్‌లో డిప్యూటీ స్పీకర్ నిర్వహించిన జలాసన ప్రక్రియ అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణలు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రీడల ఆవశ్యకతను తెలుపుతూ డిప్యూటీ స్పీకర్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం భావితర క్రీడాకారుల్లో తప్పకుండా స్ఫూర్తి నింపుతుందని.. చైతన్యం తీసుకొస్తుందని అభిప్రాయపడ్డారు. సామాజిక చైతన్యానికి, ప్రజల ఆరోగ్యానికి ఇలాంటి ప్రక్రియలు ఎంతో దోహదపడతాయని పేర్కొంటూ.. డిప్యూటీ స్పీకర్ చేపట్టిన సాహసాన్ని అభినందించారు.

అట్టహాసంగా కార్యక్రమం

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మంగళవారం తలపెట్టిన యోగాసన ప్రక్రియ అట్టహాసంగా జరిగింది. వందలాది మంది ప్రజలు, ఆయన అభిమానులు విచ్చేసి వీక్షించారు. కరతాళ ధ్వనులతో అభినందనలు తెలిపారు. స్థానిక ప్రజలు, అభిమానుల సౌకర్యార్థం ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సు ఆవరణలో, నగరంలో పలు చోట్ల ఎల్.ఈ.డి. స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

క్రీడల ప్రాధాన్యతను తెలియజేయాల్సిందే నా ఉద్దేశం : డిప్యూటీ స్పీకర్

జలాసనం వేసిన తర్వాత మీడియాతో మాట్లాడిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి క్రీడల ప్రాధాన్యతను నేటి యువతరానికి తెలియజేయాల్సిందే తన ముఖ్య ఉద్దేశమని అందుకే ఈ వయసులో కూడా ఇలాంటి సాహసాన్ని చేశానని పేర్కొన్నారు. సెల్ ఫోన్లు, టీవీల మోజులో పడి యువత క్రీడలకు దూరం అవుతున్నారని వాటి ఆవశ్యకతను తెలుసుకొని క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ప్రయోజనకర నిర్ణయాలు తీసుకుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన వంతుగా నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని వివరించారు. మహిళల కోసం ప్రత్యేకంగా పార్కును నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ప్రజలు కూడా వారి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ నిత్యం క్రీడా సాధన చేయాలని డిప్యూటీ స్పీకర్ హితవు పలికారు. వయసుతో సంబంధం లేని క్రీడ.. స్విమ్మింగ్ అని దీనిని రోజూ సాధనం చేయటం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటీ సీఎం రాజన్నదొర, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాసు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ సురేష్ బాబు, ఎమ్మెల్యేలు శంబంగి చిన వెంకట అప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, జిల్లా ఎస్పీ ఎం. దీపిక, స్థానిక కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610,
7981904385

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలపై మార్కెట్ మీరాసాలి వేదెక్కింది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైఎస్ఆర్‌సీపీ విశాఖపట్నం విజయనగరం, అనకాపల్లి మహిళా జోనల్ ఇంచార్జి పీలా వెంకట లక్ష్మి ఈరోజు నగరంలో మీడియాతో మాట్లాడుతూ మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడంతో జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌కు మతి భ్రమించిందన్నారు. ఇది చాలా దురదృష్టకరం! ఇదేనా మీ పార్టీ విధానం అని పవన్ కళ్యాణ్ ను మీడియా ద్వారా ప్రశ్నించారు.

ఆదివారం నాటి మీటింగ్‌లో స్వయంసేవక సంస్థపై పవన్ కళ్యాణ్ క్రికెట్ విసిరిన సంగతి తెలిసిందే! ఈ విషయంపై గత 2 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీకి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ కలిసి క్రమపణలు చెప్పాలని మహిళా నేత పీలా వెంకట లక్ష్మి కోరారు. అంతే కాకుండా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై కూడా పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు! కనీసం ముఖ్యమంత్రి కుర్చీకైనా గౌరవం ఇవ్వాలని పవన్ కళ్యాణ్‌ను కోరారు.

అంగన్వాడి సమస్యలపై అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద తలపెట్టిన 36 గంటల మహా ధర్నా

కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అంగన్వాడీల రాష్ట్ర సమితి పిలుపుమేరకు జిల్లాలో అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ వద్ద అంగన్వాడీలు 36 గంటల మహా ధర్నా నిర్వహించారు. చేలాదిగా తరలివచ్చిన అంగన్వాడీ కార్యకర్తలు ధర్నాలో పాల్గొని సానుకూలంగా ధర్నా చేస్తున్న అంగన్వాడీ అందోళన ను పోలీసు జులుం తో అణచివేయాలని చూస్తుందని అంగన్వాడీలు వాపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం పారుగు రాష్ట్రం కంటే ఎక్కువ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యల పరిష్కరించడానికి సానుకూలంగా స్పందించడం లేదని శాంతియుతంగా చేస్తున్న తమ ధర్నాను విఫలం చేయాలని ప్రయత్నిస్తుందన్నారు. సీపీం డౌన్డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ఒకానొక సమయంలో కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించేందుకు అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయంలోపలికి చొచ్చుకు పోయేందుకు ప్రయత్నించారు .పోలీసులు వారిని అడ్డుకున్న ప్రయత్నం చేయడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. పోలీసులు అంగన్వాడీల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి..

అంగన్వాడీ కార్యకర్తలను అదుపు చేసేందుకు పోలీసులు కు నవాల్ గా మారింది..

భారీ ఎత్తున మోహరించిన పోలీసులు..

అంగన్వాడీలకు పోలీసులు మధ్య జరిగిన తోపులాటలో కొంతమంది అంగన్వాడి టీచర్లకు గాయాలయ్యాయి. పోలీసులు 108 సహాయంతో వారిని అనకాపల్లి ఎస్టీఆర్ హాస్పిటల్ కు తరలించారు. ప్రభుత్వం తమ అందోళన అణిచివేయాలని చూసిన త్గగేది లేదని 36 గంటల ధర్నా అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని అంగన్వాడి నేతలు అన్నారు

SAPTARUSHI CHARITABLE TRUST
"15-07-2023 అనగా శని త్రయోదశి రోజున ఈ రాశులవారికి శాస్త్రోక్తంగా శని దోష నివారణకై తైలాభిషేకములు నిర్వహించబడును."
(అష్టమి శని)
భరణి నక్షత్రము - 4 ప పాదం
పుష్యమి - 1,2,3,4 పాదాలు
ఆశ్లేష - 1,2,3,4 పాదాలు
(అర్ధాష్టమి శని)
విశాఖ-4 ప పాదం
అనురాధ-1,2,3,4 పాదాలు
జేష్ఠ-1,2,3,4 పాదాలు
(ఏలినాటి శని)
ఉత్తరాషాఢ-1,2,3,4 పాదాలు
శ్రవణం-1,2,3,4 పాదాలు
ధనిష్ఠ, మకర, కుంభం, మీన రాశులకు
Scan & Pay
Amount : 501/-
Place : ముందేశ్వరాలయం, ముందవల్లి, రావులపాలెం
+91 8179163833
www.saptarushi.in
Sri Ram Nagar, Peddagolla Palem, Sabbavaram (MD), Visakhapatnam-531035.

టిడ్కో మరియు పబ్లిక్ హెల్త్ మరియు మునిసిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన

పార్వతీపురం: పార్వతీపురం నియోజకవర్గం చరిత్రలో 80 కోట్లతో భారీ టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ లో నిర్మాణములో వున్నటువంటి 768 గృహాలకు మరియు పార్వతీపురం మునిసిపాలిటీ ప్రజలకు పూర్తి స్థాయిలో మంచి నీటి సరఫరా అందించే దిశగా టిడ్కో మరియు పబ్లిక్ హెల్త్ మరియు మునిసిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన.

టిడ్కో సహకారం తో 12 కోట్ల తో భారీ మంచినీటి సరఫరా పథకం అందుబాటులో కి 50 లక్షల లీటర్ల నీరు తద్వారా పార్వతీపురం నకు తీరనున్న మంచినీటి కొరత ఇంతటి బృహత్తర పథకాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మాత్రమే.

పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనలో భాగంగా ఏ.పి.టిడ్కో వైస్ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ టిడ్కో ఇంజనీరింగ్ అధికారులతోను మరియు మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి అధ్వాపిలలో నిర్మాణం చేపట్టిన టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ పనులను పరిశీలించి అయా గృహ సముదాయాలకు శాశ్వత ప్రాతిపదికన మంచి నీటి సరఫరా అందించే విధముగా చేయవోవు కార్యచరణ గురుంచి అధికారులుతో చర్చించడం జరిగింది.

ప్రస్తుతం నీటి లభ్యత కొరత కారణంగా రెండు రోజులకు ఒకమారు నీరు అందిస్తున్న సమస్య నుండి ప్రతిరోజూ నీరు ఇవ్వటానికి ప్రణాళిక తోటపల్లి ఇరిగేషన్ అధికారులు నుండి అనుమతి లభించిన దరిమిలా పబ్లిక్ హెల్త్ మరియు టిడ్కో ద్వారా 12 కోట్లతో పథకాన్ని చేపడుతున్నామని దీని ద్వారా కనీసం 50 లక్షల లీటర్ల నీరు లభ్యమవుతుంది.

పై పథకాన్ని కొద్ది రోజుల్లో అమలు లోకి తెచ్చే విధంగా ఇంజనీరింగ్ అధికారులు తో తోటపల్లి నదిలో ప్రస్తుతం వున్నా ఊట బావులు పంప్ హౌస్ లు పరిశీలిస్తూ నీటి లాభీటట కోసం ఇరిగేషన్ అధికారులు తో మాట్లాడి కావాల్సిన అనుమతులు తీసుకోవడం జరిగింది.

తదుపరి పార్వతీపురం మునిసిపాలిటీగా ఏర్పడినప్పటి నుండి అప్పటి పాలకులు చేసిన పథకం నేటివరకు అందుబాటులో వుంది జనాభా పెరిగిన దృష్య మంచి నీటి సరఫరా అనేది పెను సమస్యగా ఉండటము వలన ప్రజలు చాలా తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, కనుక దీనిని గమనించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా శాశ్వత ప్రాతిపదికన మంచి నీటి సరఫరా అందించే దిశగా కార్యాచరణ చేపట్టాలని ఇంజనీర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఆ పనులు కొద్ది రోజులు ప్రారంభం అయి నాలుగు నెలల్లో పథకాన్ని పూర్తి చేసి దినల్ పని చెయ్యాలని ఆదేశించడమైనది

ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్నదని మరియు వారికి అందించవలసిన సేవలు కల్పించే దిశగా పెద్దపీట వేస్తున్నదని అధికారులకు తెలియజేయడం జరిగింది.

అదే విధముగా శాశ్వత చేస్తున్నటువంటి 768 వై.యెస్.ఆర్ జగన్నన్నగర్ జిం3 గృహ నముదాయాలు జగనన్న లేఔట్ లు పార్వతీపురం పురపాలక సంఘం భవిష్యత్ లో పెద్దయెత్తున ప్రభుత్వ కార్యాలయాలు రానున్న సందర్భములో మంచి నీటిని అందిస్తూ ముఖ్యముగా అవసరమైన వెదల్లు అయిన 60 అడుగుల రోడ్ కు కావలసిన మార్కింగ్ కు స్థానిక టిడ్కో ఇంజనీర్లతో కలసి రూపొందించి ఇప్పటివరకు పూర్తి చేసిన పనులను గురుంచి అధికారులను అడిగి తెలుసుకొని తదుపరి వీలైనంత త్వరగా ఇంకనూ చేయవలసిన నిర్మాణ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే విధముగా కార్యాచరణ చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

అదే విధముగా ఇండ్లతో పాటు మౌళిక సదుపాయాలైన జ.ఎల్.ఎస్. ఆర్ , ఈ.ఎల్.ఎస్. ఆర్.,వాటర్ సప్లై, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, రోడ్లు, గ్రీనరీ ఎలెక్ట్రిఫికేషన్ మరియు మురుగు కాలువలు ఏర్పాటు చేస్తూ చక్కటి పర్యావరణము కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సదుపాయం కల్పిస్తూ ఇళ్ళు అందజేసే విధముగా కార్యాచరణను రూపొందించాలని అధికారులకు తెలపడమైనది మరియు ఇప్పటికే గృహాలు నిర్మాణం పూర్తి ఏన వాటికి ఎప్పటికప్పుడు ఇంటర్నల్ వర్క్స్ ప్లాస్టింగ్ పుట్టి కిచెన్ ప్లంబింగ్ ఎలక్ట్రికల్ వర్క్ లు తో పటు రిజిస్ట్రేషన్ లు పూర్తి చెయ్యాలని ఆదేశించారు.

ఈ ప్రాజెక్ట్ ద్వారా పూర్తిగా ఉచితంగా 768 గృహాలను నిర్మిస్తూ రిజిస్ట్రేషన్ కూడా ఉచితంగా చేసి సుమారుగా10 లక్షల ఆస్తిని ఉచితంగా అందిస్తున్న ముఖ్యమంత్రి గౌరవ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మాత్రమే.

పైన తెలిపిన ఈ కార్యక్రమంలో టిడ్కో ఎస్.ఈ. డి నరసింహ మూర్తి గారు, పబ్లిక్ హెల్త్ ఈ ఈ దక్షిణ మూర్తి ఈ.ఈ. జ్యోతి, డి.ఈ.ఈ. బాలకృష్ణ, మునిసిపల్ ఇంజనీర్స్ మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది మరియు స్థానిక నాయకులూ ప్రజలు పాల్గొనడం జరిగింది.

Sugar Free
Fitearly
సడివయస్కులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्तर उपरान्त
फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తార్న్, శొంఠి, తులసి, అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిశ్రితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరిక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం
ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED
HEALTH AND HAPPINESS
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa, Street No 16, Amberpet, Hyderabad - 500013, Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, Sudhakar : 7981904385.